నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 7-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 257 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బదిలీ

న్యూఢిల్లీ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్ జస్టిస్ ఎస్వీ భట్టిలను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.కొలీజియం సిఫార్సుతో తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బదిలీ అయ్యారు. సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను నియమించారు. 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉజ్జల్ భూయాన్ పని చేశారు. కొలీజియం సిఫార్సుతో తెలంగాణ హై కోర్టు చీఫ్ జస్టిస్ సుప్రీం కోర్టుకు బదిలీ అయ్యారు. మరో చీఫ్ జస్టిస్ కూడా బదిలీ అయ్యారు. కేరళ హైకోర్టు నుంచి జస్టిస్ ఎస్వీ భట్‌ను సుప్రీం కోర్టు జడ్జిగా నియమించారు.ప్రస్తుతం జస్టిస్ భూయాన్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తుండగా, జస్టిస్ భట్టి కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు.

డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిన పోస్టుల భర్తీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిన పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 2,858 పోస్టులకు గానూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఇందులో కాంట్రాక్ట్ పద్ధతిన 527 మంది లెక్చరర్లను, 341 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిన, 50 మంది టీఎస్‌కేసీ ఫుల్ టైమ్ మెంటర్లను హోనరేరియం కింద, 1,940 మందిని గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఈ పోస్టుల కాలపరిమితి 2024, మార్చి 31తో ముగియనుంది.

తెలంగాణలో మరో 14,565 ఇంజినీరింగ్ సీట్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో మరో 14,565 ఇంజినీరింగ్ సీట్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్ గ్రూపుల్లో సీట్లు వెనక్కి ఇస్తామని పేర్కొంటూ ఇంజినీరింగ్ కాలేజీలు కంప్యూటర్ కోర్సుల్లో సీట్లకు అనుమతి కోరాయి. దీంతో 6,930 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే కొత్తగా 7,635 ఇంజినీరింగ్ సీట్లకు ప్రభుత్వం అనుమతి ఖరారు చేసింది. ఫలితంగా అదనపు సీట్లతో ఏటా సర్కారుపై రూ. 27.39 కోట్ల భారం పడనుంది. ఇటీవల 86,106 ఇంజినీరింగ్ సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, తాజాగా అనుమతిచ్చిన వాటితో కలిపి రాష్ట్రంలో ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య 1,00,671కి చేరింది.

సీఎం కేసీఆర్ దార్శనికతతోనే రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జోగులాంబ గద్వాల, నారాయణపేట, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో కొత్తగా తొమ్మిది మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ట్విట్టర్ వేదికగా గురువారం స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో రాష్ట్రంలో 33 జిల్లాలు జిల్లాకు మెడికల్ ఉన్నట్లు అయ్యిందని తెలిపారు. అలాగే ప్రతి జిల్లాకు ఓ నర్సింగ్ కాలేజ్, 500 పడకల ఆసుపత్రి ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా ఇలా లేదని, ఏ ఒక్క రాష్ట్రం సైతం తెలంగాణకు దరిదాపుల్లో లేదని మంత్రి స్పష్టం చేశారు. ఇదంతా సీఎం కేసీఆర్ దార్శనికతతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రత్యర్థులు వచ్చే ఎన్నికల కోసం ప్రణాళికలు రచించడంలో నిమగ్నమై ఉంటే.. మన ముఖ్యమంత్రి మాత్రం రాబోయే తరానికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో బిజీగా ఉన్నారంటూ ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం చేరువవడంతో పాటు గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీకి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేరింది. 2014నాటికి ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో తెలంగాణలో 2,850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే.. ఇప్పుడా సంఖ్య 8,340 సీట్లకు చేరింది.

అద్భుత శిల్పకళానిలయము బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్

నందికొండ, జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నాగార్జునసాగర్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన, బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్, బుద్ధవనం ఒక అద్భుత శిల్పకళానిలయమని, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ఐఐడీసీ) మేనేజింగ్ డెరైక్టర్, వైస్ చైర్మన్, నరసింహారెడ్డి అన్నారు. టీఎస్ఐఐడీసీ, అధికారుల సమావేశాల సందర్భంగా నాగార్జునసాగర్ వచ్చిన ఆయన గురువారం టీఎస్ఐఐడీసీ, సీఈవో, మధుసూదన్‌తో కలిసి బుద్ధవనాన్ని సందర్శించారు.బుద్ధవనం ప్రత్యేకాధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనం లోని వివిధ పర్యాటక ఆకర్షణలు, వాటి ప్రత్యేకతలను వివరించారు. బుద్ధవనంలో కృష్ణాతీరం వద్ద గల వ్యూపాయింట్ ను సందర్శించి.. ప్రకృతి ప్రేమికుల కోసం వ్యూపాయింట్ ను అభివృద్ధి చేయ వచ్చన్నారు.బుద్ధవనంలోని ప్రధాన ఆకర్షణ అయిన మహా స్థూపం చుట్టూ అలంకరించిన శిల్పఫలకాల్లోని బుద్ధుని జీవితం, జాతక కథలు, బౌద్ధ సాంస్కృతిక అంశాలను బుద్ధవనం, బుద్దిస్ట్ ఎక్సర్ట్ కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు, కె.మధుసుదన్ రెడ్డి, డి.ఆర్. శ్యాంసుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ మహిమాన్వయోగ కళమున
అహ అహ లాడెడి కళఱిశిన 'రూపొదళ'పై
బహు శ్లాఘ్య సాధ కేమ్మున
శుభమిం చెను కిట్టదేమ్ము శ్రీపుత్రుడుమున్నా॥

-రాధశ్రీ
సెల్:9494481210

(జులై 7మన దేశంలోని మొట్టమొదటి బహుశాస్త్రసాధక ప్రాజెక్టు ప్రారంభం..)

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వైభవంగా బద్ధి పోచమ్మ బోనాలు

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోనికృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పోచమ్మ బోనాల ఉత్సవం గురువారంజరిగింది. వేములవాడలో గ్రామ దేవత అయిన బద్ధి పోచమ్మకు పాఠశాల విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని విద్యార్థులతో సందడి నెలకుంది. ఇందులో భాగంగా విద్యార్థులు ఇంటి నుండి బోనాలతో, అమ్మవారిఅలంకరణతో,పోతురాజు అలంకరనతో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అన్ని కులాల సభ్యులు పోచమ్మ బోనాలు తీయడం దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ పోచమ్మ బోనాలను తీసి తమ మొక్కులను సమర్పిస్తూ పండుగల జరుపుకోవడం సంతోషకరమని, ఇందులో పాల్గొనడం తమ అదృష్టమని అన్నారు. అమ్మవారి కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంల ోప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు. వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటమి ఎరుగని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

న్యూ డిల్లీ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మాజీ ఉప ప్రధాని 37వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని సమతాస్థల్ రాజ్ హాట్ లో సమాధి దగ్గర ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి రైల్వే మంత్రిగా డిఫెన్స్ మంత్రిగా ఎన్నో శాఖలను సమర్థవంతంగా నిర్వహించి రాజకీయ నాయకుడిగా ఎంతోమందికి స్ఫూర్తిని ప్రోత్సాహాన్ని ఇచ్చి రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడిగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తో పాటు బాబు జగ్జీవన్ రామ్ 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించి ప్రజలకు మంచి సందేశాన్ని ఇవ్వాలని కోరారు బడుగు బలహీన వర్గాల్లో ఐకమత్యాన్ని పెంచడానికి జై భీమ్ జయరాం నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లను ఉన్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నాయకులు యోగేక్షేత్ర పాల్ రాజన్ చాచాజీ పూజా శర్మ అధిక అధికారి నంది కొండలరావు దినేష్ గుప్తా మనరామరాజ్యం పార్టీ నాయకులు దినేష్ శ్రీదేవి సత్యనారాయణ హైదరాబాద్ సాధన సమితి అధ్యక్షుడు జివి నేతాజీ సంఘ సేవకులు డాక్టర్ ఆదినారాయణ అమీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు

సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎంబీబీఎస్ చదవాలనుకునే సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం మెడికల్ కాలేజీలో మొత్తం 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 23 సీట్లు ఆల్ ఇండియా కోటాకి వెళ్తాయి. మిగతా 127 సీట్లలో 5 శాతం రిజర్వేషన్ ప్రకారం, అంటే 7 సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరిగింది. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పరిగణలోకి తీసుకుంటారు. సింగరేణి ఉద్యోగుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న సీఎం కేసీఆర్, ఈ మేరకు వారి పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించారు. ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సింగరేణి ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోడు పట్టాలతో ఆదివాసీలకు శాశ్వత భూమి హక్కు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, జూలై 6: జల్, జంగల్, జమీన్ అనే కుమ్రం భీం కలలను కూడా సాకారం చేసిన ఘనత ముఖ్య మంత్రి కే.చంద్రశేఖర్ రావుకే దక్కు తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని మామాడ, సారంగాపూర్ మండల కేంద్రాల్లో లబ్ధిదారులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా పరిష్కారానికి నోచని పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ పరిష్కరించి, భూమి లేని నిరుపేద గిరిజనులకు పట్టాలు అందించి భూహక్కు కల్పించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.52 లక్షల మందికి ఏకంగా 4.50 లక్షల ఎకరాలకు పైగా పోడు పట్టాలను అందిస్తున్నామని వెల్లడించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 37,000 మందికి లక్ష రెండు వేల ఎకరాలకు పోడు పట్టాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

పోడు పట్టాలు అందుకున్న రైతులకు రైతు బంధు, రైతుబీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎకరానికి ఐదు వేల రూపాయలు చొప్పున రైతుబంధు డబ్బులు జమ అవుతాయని చెప్పారు. ఇకపై అడవుల జోలికి ఎవ్వరూ వెళ్లవద్దని, అడవుల సంరక్షణకు అడవి బిడ్డలు తోడ్పాటునందించాలని కోరారు.

మరోవైపు తండాలను పంచాయ తీలుగా గుర్తించడంతోపాటు అభివృది కి నిధుల కేటాయింపు, గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు వంటివి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ..రవీంద్రనాయక్ తండాలో పోడు భూమిలో అరక పట్టి పొలం దున్నారు

పల్లె ప్రగతితో మారిన గ్రామాల రూపు రేఖలు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, జులై 6: సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల గ్రామాల రూపురేఖలు మారాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి(ఓతినితిబబివతీ రాజీఎతిబజీ ఎనిటతీజీఖీవటటఎ) అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్, గట్టుపల్లి గ్రామాలలో రూ. 18 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినా థ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ముఖ్యంగా పల్లె ప్రగతితో నర్సరీలు, క్రీడా మైదానాలు, వైకుంఠధామాలు, ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ల లాంటి సౌకర్యాలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. దీంతో పాటుగా పూర్తి స్వచ్ఛ గ్రామాలుగా మారాయని పేర్కొన్నారు. ఇటీవల మహేశ్వరంలో పర్యటించిన సీఎం కేసీఆర్ (అఓ ఐఅఖీ)మహేశ్వరం, కందుకూరు మండలా ల్లోని గ్రామాలకు రూ. 15 లక్షల చొప్పున నిధులను ప్రకటించారని తెలిపారు. మెడికల్ కళాశాల, సబ్‌స్టేషన్లను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు.

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వివరించారు. మహేశ్వరం నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకు అందిస్తామని అన్నారు. సొంత స్థలం ఉన్న వారికి రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నామని పేర్కొన్నారు.

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడాలేవని అన్నారు. దేశ ప్రజలు తెలంగాణ పథకాలు కావాలంటూ కోరుకుంటు న్నారని వివరించారు. గట్టుపల్లి గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునితా ఆంద్యానాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచెపాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూలై 14న చంద్రయాన్-3 ప్రయోగం

శ్రీహరికోట, జులై 6: చంద్ర యాన్-3 స్పేస్‌క్రాఫ్ట్‌ను ఈనెల 14వ తేదీన ప్రయోగించనున్నారు. శ్రీహరి కోటలో సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ లాంచింగ్ ప్యాడ్ నుంచి మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నది. ఈ విషయాన్ని ఇవాళ ఇస్రో వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి చంద్రయాన్3 మిషన్‌ను ఈనెల 13వ తేదీన ప్రయోగిం చను న్నట్లు ఇటీవల ఇస్రో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఒక రోజు తేడాతో ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నారు.

ఇవాళ ఉదయం ల్యాంచింగ్ ప్యాడ్ వద్దకు రాకెట్ చేరుకున్నది. ఆ ప్రయోగం కోసం పనులు వేగవంతం చేశారు. చంద్రయాన్ పేలోడ్ ఉన్న క్యాప్సూల్‌ను .. జీఎస్ఎల్వీ రాకెట్‌తో రెండు రోజుల క్రితమే అనుసంధానం చేశారు. సతీశ్ ధావన్ సెంటర్ వద్ద ఎల్వీఎం-3తో చంద్రయాన్ క్యాప్సూ ల్‌ను జత చేసినట్లు ఇస్రో తెలిపింది. దీంతో దాదాపు చంద్రయాన్-3 కీలక పనులన్నీ ముగిశాయి.

చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్ సుమారు 3900 కేజీల బరువు ఉ ంటుంది. తొలుత యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో పేలోడ్ క్యాప్సూల్ తయారు చేశారు. ఆ తర్వాత దాన్ని ప్రత్యేక వాహనంలో సతీశ్ ధావన్ సెంటర్‌కు తరలించారు. అక్కడ రాకెట్‌తో పేలోడ్‌ను అనుసంధానం చేశారు. అన్నీ అనుకూలిస్తే 13వ తేదీన.. లేదంటే 19వ తేదీలోగా చంద్రయాన్3ని ప్రయోగించనున్నట్లు ఇటీవల ఇస్రో చైర్మెన్ సోమనాథ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

రాకెట్ పైభాగంలో ఉన్న పేలోడ్‌లో ల్యాండర్, రోవర్ ఉ ంటాయి. దాంట్లో ఉన్న ప్రొపల్సన్ మాడ్యూల్ వల్ల చంద్రుడికి సుమారు 100 కిలోమీటర్ల దూరం వరకు స్పేస్‌క్రాఫ్ట్ వెళ్తుంది. నిర్దేశిత ప్రదేశంలో ల్యాండర్ సురక్షితంగా దిగుతుందని, ఆ తర్వాత రోవర్ అక్కడ రసాయనక విశ్లేషణ చేపడుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.

నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా జోరుగా వర్షాలు

న్యూ డిల్లీ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సారి రుతుపవనాల రాక కాస్త ఆలస్యమైనప్పటికీ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. దీంతో పలు రాష్ట్రాల్లోనైతే భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా.. రానున్న 24 గంటల్లో గోవా, మధ్య మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. వీటితోపాటు ఒడిషా, గుజరాత్, చత్తీస్‌ఘడ్, కోస్తా కర్ణాటక, కేరళలో కూడా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఇక బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీఘడ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.దేశ రాజధానిలో కనిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 26.5 డిగ్రీ సెల్సియస్‌కు పడిపోయాయి. ఈ సీజన్‌లో ఇది సగటు ఉష్ణోగ్రతల కంటే తక్కువ. కాగా వర్షాల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పాడ్డాయి. ఇక ముంబైలో రాత్రి నుంచి వర్షాల తీవ్రత పెరిగింది. దాదర్, మహిమ్, ఖార్, మాతుంగా, కుర్లా వంటి పలు ప్రాంతాల్లో గత 12 గంటల్లో వర్షపాతం 40 మిల్లీ మీటర్ల నుంచి 70 మిల్లీ మీటర్ల వరకు నమెదైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కేరళలోని కొట్టాయంలో ఇళ్లలోకి నీరు చేరుకుంది. మరోవైపు కక్కాడ్ నది పొంగి పొర్లడంతో కన్నూర్‌కు వరద పొటెత్తింది. దీంతో అక్కడి నివసించే వారి ఇళ్లు మునిగిపోయాయి. అధికారులు చర్యలు చేపడుతున్నారు.

కిషన్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన డాక్టర్ ఐజాక్ రాజ్

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ డాక్టర్ ఐజాక్ రాజ్ గురువారం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపిని బలోపేతం చేసి రాబోయే ఎన్నికలలో అన్ని నియోజకవర్గాల్లో గెలిపించుకోవడానికి కృషి చేయాలని అందరూ సహకరించాలని కోరారు. కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఇండో ఇజ్రాయిల్ ఫ్రెండ్ షిప్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ డిసిపి ప్రభాకర్ తదితరులు ఉన్నారు

ఆహ్వానము

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

ప్రపంచ రికార్డులు నెలకొల్పిన శ్రీత్యాగరాయ గానసభ

" కవిశేఖర " శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన
" వ్యాస మంజూష " గ్రంథావిష్కరణ - డా॥ హిప్పెళ్ల పద్మాకమలాకర్ గారికి
అంకితోత్సవం మరియు జన్నాభట్ల నరసింహప్రసాద్ కథలు,
నవలికలు - పరిశీలన పై పరిశోధన గావించి డాక్టరేట్ పొందిన
డా॥ మట్టా హాలిక, విజయవాడ అభినందన సత్కారం

ముఖ్య అతిథి :
పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్
ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి

గౌరవ అతిథి : ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్ చారిత్రక నవలా చక్రవర్తి
సభాధ్యక్షులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు సంపాదకులు, సాహితీ కిరణం
సభాప్రారంభం : శ్రీ కటా వి.ఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ
అతిథుల సత్కారం : శ్రీ బైస దేవదాసు సంపాదకులు, నేటి నిజం
పుస్తక సమీక్ష : శ్రీ పెద్దూరి వెంకటదాసు కవి, రచయిత
జోతి ప్రజ్ఞాతనం : శ్రీమతి శేషబట్టార్ రజిత అచార్య కూచిపూడి నాట్యగురువు

కృతి స్వీకర్త
డా॥ హిప్పెళ్ల పద్మాకమలాకర్

స్వాగత : డా॥ హిప్పెళ్ల పద్మాకమలాకర్, డా॥ మట్టా హాలిక, శ్రీ జనాభట్ల నరసింహప్రసాద్

అభినందన సత్కార స్వీకర్త
డా॥ మట్టా హాలిక, విజయవాడ

సాంస్కృతిక కార్యక్రమం : సంగీత విభావరి
గానం : శ్రీ లక్ష్మీనరసింహ సంగీత కళాశాల ప్రిన్సిపాల్, సంగీత గురువు, నాగారం, శ్రీమతి జన్నా భట్ల లక్ష్మీకామేశ్వరి గారి శిష్యులు. మెరుగు విష్ణు భగవాన్, టి. అర్జున్, టి. చరణ్, డి. దృపద్, కె. సత్యసాయిసుజయ్, కె. యశశ్విన్, గానవి, గొర్రె శ్రీధన్య
కూచిపూడి నృత్యం: బేబ శేషభట్టార్ ఆరోహ శరణ్య

08-07-2023, శనివారం, సా॥ 6:00 గంటలకు, కళాసుబ్బారావు కళావేదిక, చిక్కడపల్లి, హైదరాబాద్.

లయన్ గుచిబండి వెంకటరెడ్డి, చైర్మన్
లయన్ వి.వి. రాఘవరెడ్డి
ప్రధాన కార్యదర్శి, జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

శ్రీమతి కటా శారదా దీక్షితులు
ప్రధాన కార్యదర్శి, శ్రీత్యాగరాయ గానసభ

చిన్న చక్రవర్తుల సంక్షోభంలో చైనా

నేడు చైనా ఒక విచిత్రమైన సంక్షోభ అంచున నిలబడిందని, దీని ప్రభావంతో భవిష్యత్తులో చైనా తీవ్రమైన సామాజిక ఆర్థిక సమస్యలను ఎదుర్కోనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'సిక్స్ పాకెట్ సిండ్రోమ్' లేదా 'చిన్న చక్రవర్తి (లిటిల్ ఎంపెరర్)' సమస్యగా గుర్తించబడిన సమస్యతో చైనాలో చిన్నారులు స్థూలకాయ సమస్యలను ఎదుర్కొంటున్నారని తేలింది. చైనా ప్రభుత్వం తీసుకున్న ఒక జంటకు ఒకే సంతానమనే (సింగిల్ చైల్డ్ పాలసీ) నిర్ణయంతో తమ ఏకైక సంతానాన్ని ప్రేమగా పెంచుతూ ఫిజ్జాలు, బర్గర్లు, ఐస్‌క్రీమ్‌లు, ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, కొవ్వుతో కూడిన ఆహారం, చక్కర నిండిన శీతల పానీయాలు, సాసులు లాంటి ఆహార పదార్థాలకు అలవాటు చేయడంతో పిల్లలు స్థూలకాయం పొందుతున్నట్లు గమనించారు. ఏకైక సంతానానికి సంపన్న కుటుంబాల తల్లితండ్రులు, ఇద్దరు తాతలు (తండ్రి నాన్న, తల్లి నాన్న), ఇద్దరు తాతమ్మలు (నాన్నమ్మ, అమ్మమ్మ) కలిసి ఆరుగురు పిల్లాడిని లాలిస్తూ గారాబం చేయడం, కోరిన ఆహారాన్ని ఇవ్వడంతో పిల్లల్లో అధిక బరువు సమస్యలు ఉత్పన్నం కావడాన్ని "సిక్స్ పాకెట్ సిండ్రోమ్"గా పేర్కొంటున్నారు.

ముద్దు చేసి ముద్ద తినిపిస్తూ?:

ఈ సిక్స్ పాకెట్ సిండ్రోమ్ సమస్య పట్టణ పిల్లల్లో అధికంగా గమనించారు. తల్లితండ్రులు మంచి సంపాదన పరులు కావడంతో ఏకైక సంతాన ఆహారం పట్ల అధికంగా డబ్బులు వెచ్చించడానికి సహితం వెనకాడటం లేదని తేలింది. 1982లో 7 శాతం పట్టణ బాలలు అధిక బరువు కలిగి ఉండగా, 1992లో 15 శాతం, 2002లో 23 శాతం నగర పిల్లలు స్థూలకాయులుగా మారారని శాస్త్ర అధ్యయనంలో తేలింది. నేడు చైనాలో దాదాపు 12 కోట్లకు పైగా జనులు అధిక బరువు సమస్యలను అనుభవిస్తున్నారని, అందులో సగం మంది చిన్న స్థూల చక్రవర్తులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. చిన్నారుల్లో స్థూలకాయ సమస్యలతో పలు రకాల వ్యాధులు, మధుమేహ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చైనాలో వచ్చిన ఆర్థిక సామాజిక మార్పులతో తల్లితండ్రులు తమ ఏకైక సంతానాన్ని గారాబం చేసి పెంచడం, ముద్దు చేసి ముద్దలు తినిపించడం, పలు రకాల స్థూలకాయ ప్రేరేపిత ఆహారం అందుబాటులో ఉంచడంతో సిక్స్ పాకెట్ సిండ్రోమ్‌కు దారులు తెరిచినట్లు అయ్యింది. చైనాలో 7 నుంచి 22 ఏండ్ల వయస్సుగల పట్టణ బాలల్లో 16 శాతం స్థూలకాయ సమస్యలతో భారంగా బతుకుతున్నట్లు తేలింది. ప్రతి ఏట స్థూలకాయులు 8 శాతం పెరుగుతున్నారని, రానున్న రోజుల్లో ఈ సమస్య చైనాకు పెద్ద సంక్షోభ కారణం కావచ్చని హెచ్చరిస్తూ, "బిహేవియరల్ టైం-బాంబు"గా కూడా మారవచ్చని అంచనా వేస్తున్నారు.

సెడెంటరీ లైఫ్ స్టైల్:

బాల్య దశలో స్థూలకాయ సమస్య ఉత్పన్నం అయితే సహజంగా ఎదిగిన తరువాత కూడా సమస్య కొనసాగడం గమనించారు. చైనాలో లావుగా ఉన్న పిల్లలను చూసి పెద్దలు మురిసిపోతూ ఐశ్వర్యానికి సూచనగా భావించే ఆచారం ఉండడం విశేషం. యుక్త వయస్సులో జీరో సైజ్‌ను ఇష్టపడడంతో అధిక బరువు కలిగిన బాలికలు బరువు తగ్గించుకోవడం కష్టం అవుతున్నది. చైనా పట్టణ వాసులు అధిక ఆదాయాలను కలిగి ఉండడం, పశ్చిమ దేశాల ఆహార పదార్థాలు సులభంగా లభించడం, నిశ్చలమైన జీవనశైలి(సెడెంటరీ లైఫ్‌స్టైల్), కార్లలో తిరగడం, ఆల్కహాల్ పానీయాల సేవనం, భౌతిక శారీరక వ్యాయామం లోపించడం లాంటి పలు కారణాలతో సిక్స్ పాకెట్ సిండ్రోమ్ బారిన పడడం సాధారణం అవుతున్నది.

నేడు చైనా ప్రజలు, ముఖ్యంగా తల్లితండ్రులు, నలుగురు తాతలు/తాతమ్మలు తమ ఇంట్లోని ఏకైక సంతానాన్ని విచక్షణతో స్థూలకాయానికి దూరంగా పెంచాలని కోరుకుందాం. నేడు భారత సంపన్న కుటుంబాల పిల్లలు, యువత కూడా సిక్స్ పాకెట్ సిండ్రోమ్‌కు దూరంగా, ఆరోగ్యకర వాతావరణంలో పెరగాలని, ఇండియా మరొక సిక్స్ పాకెట్ సిండ్రోమ్ కేంద్రంగా మారకూడదని కోరుకుందాం.

డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మూడు వర్గాలుగా విడిపోయి తెలంగాణ బీజేపీ

-రెండు వర్గాలు సోషల్ మీడియా వార్..
-మూడో వర్గం మాత్రం సైలెంట్లో...

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణ బీజేపీ రెండు వర్గాలుగా విడిపోయి మరీ సోషల్ వార్ నిర్వహిస్తోంది. నిజానికి తెలంగాణలో ప్రస్తుతం మూడు వర్గాలు ఉన్నాయి. వాటిలో రెండు వర్గాలు సోషల్ మీడియా వేదికగా వార్ జరుపుతున్నాయి. మూడో వర్గం మాత్రం సైలెంట్. సోషల్ మీడియాలో ఎవరికి వారే పోస్టులు పెడుతున్నారు. మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కు మద్దతుగా బీజేపీ క్యాడర్ పోస్టులు పెడుతోంది. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించటాన్ని ఈ వర్గం తప్పు పడుతోంది. ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ పదవి రావటంతో.. సోషల్ మీడియాలో ఈటల వర్గం సంబరాలు చేసుకుంటోంది. కేంద్ర మంత్రి, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వర్గం మాత్రం సైలెంట్‌గా ఉంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తర్వాత తెలంగాణ బీజేపీలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానన్నారు. "బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కిషన్‌రెడ్డి గారికి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గారికి అభినందనలు. అనుభవజ్ఞులైన, సమర్థులైన మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను" అని బండి సంజయ్ తెలిపారు.

బండిని తొలగించారని యువనేత ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

-కొనసాగుతున్న రాజీనామాల పర్వం!

ఖమ్మం /హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను తొలగించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే. దీంతో అధిష్టానం బండి వర్గం తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. ఇప్పటికే ఒకరిద్దరు ముఖ్య అనుచరులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఇదిలా ఉంటే.. బండిని పదవి నుంచి తొలగించారని తీవ్ర మనస్థాపానికి గురై బీజేపీ ఖమ్మం అర్బన్ ఉపాధ్యక్షుడు, యువనేత గజ్జల శ్రీనివాస్ ఆత్మహత్యకు యత్నించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మాహత్యాయత్నం చేశారు. శ్రీనివాస్ కనిపించకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు పగులగొట్టి చూడగా.. ఫ్యాన్‌కు వేలాడుతున్న అతడ్ని చూసి హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నేతలు ఆస్పత్రికి చేరుకుని శ్రీనివాస్‌ను పరామర్శించి.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సమాచారం అందుకున్న బండి సంజయ్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం శ్రీనివాస్ చికిత్స పొందుతున్న ఆస్పత్రికి బండి వెళ్తారని తెలుస్తోంది.

ఇక సెలవు అన్నా..!

'నాపేరు గజ్జల శ్రీనివాస్.. ఖమ్మం భారీతీయ జనతాపార్టీ అర్బన్ టౌన్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నాను. బండి సంజయ్ అన్నను అధ్యక్ష పదవి నుంచి తొలగించడం నాకు బాధాకరం. నేను జీర్ణించుకోలేకపోతున్నాను. అంతేకానీ నాకు ఎవరి మీదా కోపం కాదు. నేను అన్నమీద పెంచుకున్న ప్రేమతో ఆత్మహత్య చేసుకుంటున్నాను. జై బీజేపీ.. జై బండి సంజయ్ అన్నా.. ఇక సెలవు' అని సూసైడ్ నోట్‌లో శ్రీనివాస్ రాశారు.

రాజీనామాల పర్వం!

ఇదిలా ఉంటే.. బండిని పదవి నుంచి తొలగించడాన్ని జీర్ణించుకోలేక బీజేపీ నల్గొండ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు రావు తన పదవికి రాజీనామా చేశారు. 2023లో బీజేపీ అధికారం చేపట్టాలని దృఢ సంకల్పంతో పనిచేసినటువంటి, ఒక సమయంలో మతోన్మాదులు సంజయ్ ఇంటిపై రాళ్లు రువ్వి భయభ్రాంతులకు గురిచేసినా అదరక, బెదరక రెట్టింపు ఉత్సాహంతో పనిచేశారని రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. బండి లాంటి నాయకుడు అధ్యక్ష పదవికి రాజీనామా చేయడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. ఆయన రాజీనామా తనను ఎంతో కలచివేసిందని అందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలో నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఉన్నత విద్యా సంస్థల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ

-యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) కీలక నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఉన్నత విద్యాసంస్థల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఉద్యోగాల భర్తీకి పీహెచ్‌డీ తప్పనిసరి కాదు అని స్పష్టం చేసింది. ఆ ఉద్యోగాల మార్గదర్శకాల్లోని పీ హెచ్‌డీ నిబంధనను తొలగిస్తున్నట్లు యూజీసీ ప్రకటించింది. ఈ నిర్ణయం జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది యూజీసీ. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు ఆయా అభ్యర్థులు నెట్, సెట్, స్లెట్ పరీక్షల్లో అర్హత సాధిస్తే చాలని తెలిపింది. దేశంలోని యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు పోటీ పడాలంటే పీ హెచ్‌డీని తప్పనిసరి చేస్తూ 2018లో యూజీసీ నిబంధనలు జారీ చేసింది. దీంతో ఆ నిబంధనలు దేశ వ్యాప్తంగా 2018, జులై 1 నుంచి అమల్లోకి వచ్చాయి. తాజాగా ఆ నిబంధనలను యూజీసీ సవరించింది. ఇకపై అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలంటే పీహెచ్‌డీ డిగ్రీ తప్పనిసరి కాదని యూజీసీ స్పష్టం చేసింది. బోధన పట్ల ఆసక్తి కగిలి ఉండి, పీహెచ్‌డీ డిగ్రీ లేని ఎంతో మంది అభ్యర్థులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగించింది.

జాతీయ ప్రాముఖ్యత వేదిక మార్కెట్ యార్డ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, జులై 6:వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీలను (ఏపిఎంసిలు) బలోపేతం చేసే ఆలోచనలకు భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతు ఇస్తోంది. అలాగే రైతులకు అందించే మౌలిక సదుపాయాలు మరియు సేవలను మెరుగుపరచడం ద్వారా కొత్త ఎడ్జ్ డిజిటల్ టెక్నాలజీల రాకతో వాటిని మరింత పారదర్శకంగా మరియు పోటీగా మార్చడానికి ప్రయత్నిస్తోంది.

ఏప్రిల్ 2016లో ఇ-నామ్ (నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) ప్రారంభించబడినప్పటి నుండి చాలా అభివృద్ధి జరిగింది. ఇప్పటివరకు, 23 రాష్ట్రాలు మరియు 04 కేంద్రపాలితప్రాంతాల్లోని 1361 మార్కెట్‌లు ఇ-నామ్ ప్లాట్‌ఫారమ్‌కు అనుసంధానించబడ్డాయి. 03 జూలై 2023 నాటికి 1.75 కోట్ల మంది రైతులు మరియు 2.45 లక్షల మంది వ్యాపారులు ఇ-నామ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. అలాగే 7.97 కోట్ల మెట్రిక్ టన్నుల ద 25.82 కోట్ల సంఖ్యలు (వెదురు, తమలపాకులు, కొబ్బరి, నిమ్మ ద స్వీట్ కార్న్) మొత్తం విలువ సుమారు రూ.2.79 లక్షల కోట్ల వ్యాపారం ఇ-నామ్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదైంది. ఇ-నామ్ సాధన వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో మార్గనిర్దేశం చేసింది. 1361 నియంత్రిత మార్కెట్లు ఇ-నామ్ ప్లాట్‌ఫారమ్‌లో భాగమయింది. వివిధ మార్కెట్ల మధ్య పోటీతో రైతులు మంచి ధరను పొందేందుకు మరియు మరీ ముఖ్యంగా అంతర్ రాష్ట్ర వాణిజ్యంలో ఇ-నామ్ చాలా అవసరం అని భావించబడింది. అంతర్ మార్కెట్లు మరియు అంతర్-రాష్ట్ర వాణిజ్యం కోసం పారదర్శక ధరలను కనుగొనే విధానంతో నాణ్యత ఆధారిత వ్యాపారాన్ని ప్రోత్సహించడం ద్వారా భారతదేశం అంతటా సమర్థవంతమైన మరియు అవాంతరాలు లేని మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా రైతుల మిగులు ఉత్పత్తులకు పెద్ద పరిధిని సృష్టించడానికి మరింత సమిష్టి జోక్యం అవసరం.

విధాన సంస్కరణల దశను తదుపరి స్థాయికి తీసుకువెళ్లడం మరియు తుది వినియోగదారు ధరలో ఉత్పత్తిదారుల వాటాను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 21 ఏప్రిల్ 2023న ఇంటర్-మండిని ప్రోత్సహించడానికి ఒక ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. మార్కెట్ యార్డ్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ (ఎంఎన్ఐ) భావన అమలు ద్వారా అంతర్ రాష్ట్ర వాణిజ్యం ఈ నిపుణుల కమిటీకి ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా ద బీహార్ రాష్ట్రాల అగ్రి మార్కెటింగ్ బోర్డుల సభ్యులతో కర్ణాటక ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (వ్యవసాయం) డాక్టర్ మనోజ్ రాజన్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రతినిధితో పాటు, డైరెక్టర్ (వ్యవసాయ మార్కెటింగ్),డి ఏడఎఫ్ డబ్ల్యూ, భారతప్రభుత్వం, డిప్యూటీ ఏఎంఏ,డిఎంఐ,ఎస్ఎఫ్ఏసి నుండి ప్రతినిధిలతో పాటు ఇ-నామ్ కోసం వ్యూహాత్మక భాగస్వామి కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఎంఎన్ఐ అమలు కోసం ఫ్రేమ్‌వర్క్‌ను సిఫార్సు చేసే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించారు.

4 జూలై, 2023న నిపుణుల కమిటీ చైర్‌పర్సన్ ఎంఎన్ఐ ప్లాట్‌ఫారమ్‌పై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించారు. ఎంఎన్ఐ-పి ప్లాట్‌ఫారమ్, లీగల్ ఫ్రేమ్‌వర్క్ ద ఇంటర్-స్టేట్ రెసిప్రోసిటీ ఆఫ్ లైసెన్స్ మరియు మూవ్‌మెంట్, వివాద పరిష్కార విధానం, రోల్‌అవుట్ స్ట్రాటజీ మొదలైన వాటి అమలు ఫ్రేమ్‌వర్క్‌ను పైన పేర్కొన్న కమిటీ సిఫార్సు చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్ పాల్గొనే రాష్ట్రాల రైతులకు తమ మిగులు ఉత్పత్తులను తమ రాష్ట్ర సరిహద్దులు దాటి విక్రయించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్ వ్యవసాయ విలువ గొలుసులోని వివిధ విభాగాల నైపుణ్యాన్ని ప్రభావితం చేసే డిజిటల్ పర్యావరణ వ్యవస్థలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది.

తల్లి, చెల్లెలు షర్మిలను కలవకూడదనే షెడ్యూల్‌ను మార్చుకున్న జగన్

కడప జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైఎస్ కుటుంబంలో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. ఈ నెల 8 వతేది ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల, భార్య విజయమ్మ 7వ తేదీ రాత్రికి ఇడుపులపాయ చేరుకోనున్నారు. ఈ విషయం తెలుసుకున్న జగన్ తన షెడ్యూల్‌ను మార్చుకున్నారని కడపలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి అయినా.. వర్ధంతి అయినా కూడా జగన్ ఎన్ని పనులు ఉన్నా కూడా పక్కనబెట్టేసి ఉదయాన్నే వచ్చి కార్యక్రమంలో పాల్గొంటారు. అలాంటిది ఆయన ఎన్నడు లేని విధంగా తన షెడ్యూల్‌ను 8 తేది సాయంత్రానికి మార్చుకున్నారు. తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిలను కలవకూడదనే జగన్ తన షెడ్యూల్‌ను మార్చుకున్నారని జనం చర్చించుకుంటున్నారు. దీంతో ఈ విషయం కడపలో హాట్ టాపిక్‌గా మారింది. గత ఏడాది వర్ధంతి కార్యక్రమానికి షర్మిల హాజరవగా.. అన్నాచెల్లెళ్ల మధ్య గొడవ కావడంతో రాత్రికి రాత్రే ఆమె హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ప్రతిసారి 8 తేది ఉదయం 8 గంటలకు జగన్ రెడ్డి వైఎస్ ఘాట్ వద్ద నివాళులర్పించే వారు. మొదటి సారిగా 8 తేది సాయంత్రానికి షెడ్యూల్‌ను మార్చుకుని హాట్ టా

గిరిజనుడి పాదాలను కడిగి క్షమాపణలు చెప్పిన సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్

భోపాల్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మధ్య ప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో బీజేపీ నేత ప్రవేశ్ శుక్లా అవమానించిన గిరిజనుడికి ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ క్షమాపణ చెప్పారు. బాధితుని పాదాలను కడిగి, శాలువతో సత్కరించారు. నిందితుడిని బుధవారం తెల్లవారుజామున అరెస్టు చేయడంతోపాటు, అతని ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేసిన సంగతి తెలిసిందే. దశమత్ రావత్ అనే గిరిజన కూలీపై ప్రవేశ్ శుక్లా మూత్ర విసర్జన చేస్తున్నట్లు కనిపిస్తున్న ఓ వీడియో ఇటీవల బయటపడింది. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైంది. ముఖ్యమంత్రి శివరాజ్ వెంటనే స్పందించి, నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడిని తాను భోపాల్‌లో కలుస్తానని, క్షమాపణ చెబుతానని ప్రకటించారు. నిందితుడిని పోలీసులు బుధవారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. ఐపీసీ సెక్షన్లు 294 (అసభ్యకర చర్యలకు పాల్పడటం), 504 (శాంతికి భంగం కలిగేవిధంగా ఉద్దేశపూర్వకంగా అవమానించడం), ఎస్సీ, ఎస్టీ చట్టం, జాతీయ భద్రత చట్టం ప్రకారం నిందితునిపై ఆరోపణలను నమోదు చేశారు. బుధవారం సాయంత్రం నిందితుని అక్రమ ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేశారు. ఆ సమయంలో ఆయన తల్లి స్పృహ కోల్పోయారు. మధ్య ప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా మాట్లాడుతూ, నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎం చౌహాన్ బుధవారం ఇచ్చిన ట్వీట్‌లో సిద్ధి జిల్లాలో ఓ వ్యక్తి మరొక వ్యక్తిపై మూత్ర విసర్జన చేస్తున్నట్లు కనిపిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని, ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేసి, జాతీయ భద్రత చట్టం నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. బాధితుడిని, ఆయన కుటుంబ సభ్యులను తాను భోపాల్‌లో కలుస్తానని చెప్పారు. బాధితుడు దశమత్ రావత్‌ను శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం కలిశారు. రావత్‌ను కుర్చీలో కూర్చోబెట్టి, ఆయన పాదాలను శివరాజ్ కడిగారు. ఆయనకు శాలువ కప్పి సత్కరించి, క్షమాపణ చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలను ట్విటర్ వేదికగా షేర్ చేశారు. తన మనసు ఎంతో బాధతో నిండిపోయిందని, ప్రజలే తనకు దేవుళ్లని చెప్పారు.

పురంధరేశ్వరికి ఏపీలో బీజేపీ బలం పెరగదు : సీపీఐ నేత రామకృష్ణ

విజయవాడ జూలై 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పుపై సీపీఐ నేత రామకృష్ణ స్పందించారు. సోము వీర్రాజుపై అనేక ఆరోపణలు వచ్చాయని.. వైసీపీకి అనుకూలంగా పని చేశారనే భావన ఉందని తెలిపారు. అందుకే ఆయన్ని తప్పించి పురంధరేశ్వరికి ఇచ్చారని అనుకుంటున్నానని అన్నారు. సత్యకుమార్, రమేష్ పేర్లు వినిపించినా వారికి ఇవ్వలేకే ఆమెకు ఇచ్చారన్నారు. పురంధరేశ్వరికి ఇచ్చినా ఏపీలో బీజేపీ బలం పెరగదని స్పష్టం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి బీజేపీ పెద్దల అండ పుష్కలంగా ఉందన్నారు. ఆయన అడిగినప్పుడు నిధులు ఇస్తారని.. కేసుల్లో బెయిల్ ఇస్తారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి కేంద్ర పెద్దల సహకారం లేదని ఎవరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. పొత్తుల విషయంలో ఎవరి అంచనాలు వారివన్నారు. పురంధరేశ్వరి రామారావు కుమార్తె అయినా బీజేపీతో ఎన్టీఆర్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. బీజేపీతో చంద్రబాబు పొత్తు పెట్టుకుంటాడని తాను అనుకోవడం లేదని రామకృష్ణ పేర్కొన్నారు.

మంత్రి అంబటి ప్రధాన అనుచరుడు బత్తుల ఆదినారాయణ టీడీపీలో చేరిక

పల్నాడు జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీడీపీలో చేరికలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. అటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఇక నేడు మంత్రి అంబటి రాంబాబు ప్రధాన అనుచరుడు ఆయనకు షాక్ ఇచ్చి టీడీపీలో జాయిన్ అయ్యారు. కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో వైసీపీ నేత బత్తుల ఆదినారాయణ టీడీపీలో చేరారు. సత్తెనపల్లి వైసీపీ లీగల్ సెల్‌కు బత్తుల ఆదినారాయణ అధ్యక్షుడిగా ఉన్నారు. మంత్రి అంబటి రాంబాబుకు ప్రధాన అనుచరుడు కావడం గమనార్హం. అలాగే ఏపీ కాపునాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కూడా ఆదినారాయణ పని చేశారు.

ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. "ప్రముఖ న్యాయవాది, సత్తెనపల్లి వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ గారు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదినారాయణ గారిని చంద్రబాబు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాము. రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికి.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలతో పాటు మేధావులు, న్యాయవాదులు కలిసి కట్టుగా కృషి చేయాలి" అన్నారు.

కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో రూ. 12 కోట్లతో క్యూలైన్ కాంప్లెక్స్..

-శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశారని, ఇప్పుడది తెలంగాణకు కల్పతరువుగా మారిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. మల్లన్న సాగర్ జలాశయాన్ని ప్రారంభించి.. ఆ గోదావరి జలాలతో తెచ్చి మల్లన్నకు కాళ్లు కడిగి మెక్కులు చెల్లించుకున్నారని చెప్పారు. ఈ సంవత్సరం ఇంకా కాలంకాకున్నా మల్లన్న దేవుడి ఆశీస్సులతో వర్షం కోసం ఎదురు చూపులు చూడకుండా కాళేశ్వరం ద్వారా వచ్చే జలాలు ఉన్నాయని రైతులు ధైర్యంగా, నమ్మకంతో నారు పోశారన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన క్యూ లైన్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మల్లన్న దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. మొక్కు తీర్చుకొనేందుకు వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీమేరకు రాజీవ్ రహదారి నుంచి ఆలయానికి వచ్చేలా రూ.10.30 కోట్లు నిధులతో డబుల్ లేన్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఉండేవి కావని మంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధికై రూ.36 కోట్లు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టినట్లు వెల్లడించారు. మల్లన్న కల్యాణోత్సవంలో ఇచ్చిన హామీ మేరకు స్వామివారికి బంగారు కిరీటం, వెండి తలుపులు, వెండి ముఖద్వారాలు చేయించినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలోని గుట్టపై 100 గదులతో సత్రాలు త్వరితగతిన పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. గతంలో మల్లన్న క్షేత్రానికి రూ.4 నుంచి 5 కోట్లు ఆదాయం మాత్రమే వచ్చేదని, కానీ ఇప్పుడు రూ.18 కోట్ల మేర ఆదాయం వస్తున్నదని మంత్రి వెల్లడించారు. 6

జూలై 7-8 తేదీల్లో మేయర్ సమ్మిట్ కోసం జీ 20 యొక్క యూ20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 6:ప్రపంచంలోని 57 నగరాలు మరియు భారతదేశం నుండి 35 నగరాల నుండి ప్రతినిధులు 7-8 జూలై, 2023న అహ్మదాబాద్ మరియు గుజరాత్‌లోని గాంధీనగర్ జంట నగరాల్లో సమావేశమవుతారు. జీ 20 కింద ఎంగేజ్‌మెంట్ గ్రూప్ అయిన అర్బన్ 20 యొక్క ఆరవ మేయర్ శిఖరాగ్ర సమావేశం కోసం సంసిద్ధం అవుతోంది. జీ 20 దేశాల నుండి నగరాల మధ్య చర్చలను సులభతరం చేయడం ద్వారా, యూ20 పట్టణ ప్రాధాన్యతలకు సంబంధించి జీ 20 చర్చలకు సమిష్టిగా తెలియజేయడానికి నగరాల కోసం ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ ప్రతినిధులు మరియు నాలెడ్జ్ పార్టనర్‌లతో పాటు మేయర్‌లు, డిప్యూటీ మేయర్‌లు మరియు నగర అధికారులతో సహా 500 మందికి పైగా పాల్గొనడంతో, ఇది ఇప్పటివరకు జరగని అతిపెద్ద యూ20 సమ్మిట్‌లలో ఒకటిగా మారింది. జంట నగరాలు బ్యానర్లు మరియు పోస్టర్లతో అహ్మదాబాద్ సిటీ, యూ20 చైర్ యొక్క ప్రాధాన్యతలను హైలైట్ చేస్తాయి.

ప్రతినిధులకు స్వాగతం పలికేందుకు అహ్మదాబాద్ సిద్ధంగా ఉంది. శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతం చేసేందుకు విస్తృత సన్నాహాలు కొనసాగుతున్నాయి. ప్రారంభ సెషన్ మరియు జీ 20 నాయకులకు మేయర్లు యూ20 కమ్యూనిక్‌ని అందజేయడంతో పాటు, రెండు రోజుల షెడ్యూల్‌లో అనేక నేపథ్య సెషన్‌లు మరియు స్పాట్‌లైట్ ఈవెంట్‌లు ఉన్నాయి. ఈ సమావేశ నిర్వహణ కు, అహ్మదాబాద్‌కు నోడల్ మంత్రిత్వ శాఖగా హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్, యూ20 యొక్క టెక్నికల్ సెక్రటేరియట్ మరియు యూ20 కన్వీనర్‌లు, సీ 40 నగరాలు మరియు స్థానిక ప్రభుత్వాలు) సిటీస్ మరియు యూ సీ ఎల్ జీ (యునైటెడ్) మద్దతు ఇస్తున్నాయి.

మేయర్ సమావేశాన్ని జులై 7న గౌరవ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయ్ పటేల్ మరియు గౌరవ హౌసింగ్ మరియు అర్బన్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ అధికారికంగా ప్రారంభిస్తారు. అహ్మదాబాద్ నగరం తరపున గౌరవ అహ్మదాబాద్ మేయర్, శ్రీ కిరిట్‌కుమార్ జే. పర్మార్, ప్రతినిధులకు స్వాగతం పలుకుతారు మరియు జీ 20 యొక్క సౌస్ షెర్పా శ్రీ అభయ్ ఠాకూర్ మరియు హౌసింగ్ మరియు అర్బన్ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి,భారతీయ నగరాల అభివృద్ధి పథం పై వారి దృక్కోణాలను పంచుకుంటారు.

శిఖరాగ్ర సమావేశంలో ఆరు యూ 20 ప్రాధాన్యతా రంగాలపై నేపథ్య సెషన్‌లు నిర్వహించబడతాయి. యూ 20 ప్రాధాన్యతా అంశాలు జీ 20 పర్యావరణ బాధ్యత, క్లైమేట్ ఫైనాన్స్ మరియు భవిష్యత్ నగరాలపై ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిధ్వనిస్తున్నాయి. యూ 20 కింద ఉన్న ఆరు ప్రాధాన్యతలు ; 'పర్యావరణ బాధ్యతాయుత ప్రవర్తనలను ప్రోత్సహించడం', 'వాతావరణ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడం', 'నీటి భద్రతకు భరోసా', 'స్థానిక సంస్కృతి మరియు ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం', 'పట్టణ పాలన మరియు ప్రణాళిక కోసం ఫ్రేమ్‌వర్క్‌లను పునర్నిర్మించడం' మరియు 'డిజిటల్ పట్టణ భవిష్యత్తులను ఉత్ప్రేరకపరచడం' నేపథ్య సెషన్‌లు ఉంటాయి. టోక్యో, రియాద్, పారిస్, సూరత్, శ్రీనగర్, అమ్మాన్, లాస్ ఏంజిల్స్, న్యూయార్క్ సిటీ, కటోవిస్, రియో ??డి జనీరో, దుబాయ్, ఇండోర్, కిచెనర్, లండన్, మాంటెవీడియో, జోహన్నెస్‌బర్గ్, కొచ్చి మరియు డర్బన్ తదితరాలు నగరాల నుండి మేయర్లు లేదా సమానమైన నగర నాయకులు చర్చలు జరుపుతారు అలాగే ప్రదర్శనలు ఉన్నాయి.

ఈ సెషన్‌లను నిర్వహించడానికి అనేక మంది నాలెడ్జ్ భాగస్వాములు ఎన్ ఐ యూ ఏ తో సహకరిస్తున్నారు. వీటిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సీ 40 సిటీస్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, యునెస్కో, యూనిసెఫ్, జీ ఐ జెడ్ మరియు ఐ సీ ఎల్ ఈ ఐ ఉన్నాయి. యూ ఎన్ ఏజెన్సీలు, ప్రపంచ బ్యాంక్ గ్రూప్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, మరియు బహుపాక్షిక సంస్థలు, డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు మొదలైన వివిధ సంస్థల నుండి పట్టణ అభివృద్ధి సమస్యలపై నిపుణులు ఈ సెషన్‌లలో వక్తలు మరియు చర్చలలో పాల్గొంటారు.

ప్రపంచవ్యాప్తంగా పాల్గొనే మేయర్‌లు యూ 20 ప్రాధాన్యతలు మరియు నగరాల కోసం సుస్థిరత ఎజెండాపై మరింత చర్చించడానికి రెండు రోజులలో క్లోజ్డ్ డోర్స్ సెషన్‌లలో పాల్గొంటారు. సమ్మిట్ యొక్క రెండవ రోజు క్లోజ్డ్-డోర్ సెషన్ 'క్లైమేట్ ఫైనాన్స్' అనే అంశంపై నగరాల రౌండ్ టేబుల్‌గా రూపొందించబడింది.

మేయర్ సమ్మిట్ సందర్భంగా, ప్రతినిధులు గాంధీనగర్‌లోని అత్యాధునిక వ్యాపార జిల్లా అయిన గిఫ్ట్ సిటీ (గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ)ని సందర్శిస్తారు. ప్రతినిధులు వారసత్వ సందర్శన ద్వారా పాత అహ్మదాబాద్ యొక్క నిర్మాణ అద్భుతాలను కూడా వీక్షిస్తారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్ర మరియు ప్రపంచ శాంతి మరియు అహింసా సందేశాలను అర్థం చేసుకోవడానికి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శిస్తారు. సబర్మతి రివర్ ఫ్రంట్‌తో సహా అహ్మదాబాద్ నగరంలో చేపట్టిన పలు పట్టణాభివృద్ధి కార్యక్రమాలను కూడా వారు సందర్శిస్తారు. ప్రతినిధులు గుజరాత్ మరియు భారతదేశ సంస్కృతి యొక్క వివిధ కోణాలను ప్రతిబింబించే కార్యక్రమాలకు కూడా హాజరవుతారు మరియు ప్రామాణికమైన గుజరాతీ వంటకాల రుచిని అనుభూతిస్తారు.

కమ్యూనిక్ అనేది ప్రతి శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జీ 20 దేశాల్లోని నగరాలు ఆమోదించి వెలువరించే యూ 20 చర్చల యొక్క ఫలిత పత్రం. మేయర్ సమ్మిట్ జీ 20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ మరియు గౌరవనీయులైన కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాలు మరియు పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరికి పాల్గొనే మేయర్లు కమ్యూనికేట్‌ను అందజేయడంతో ముగుస్తుంది.

వైసిపినేతలు, జిల్లా ఎస్పి, డిఎస్పిల వత్తిడి వల్లే సీఐ ఆత్మహత్య

-ఎమ్మెల్యే కేతిరెడ్డి పై ఎన్నికల సంఘానికి పిర్యాదు
-ఎస్పి ,డిఎస్పి లను సస్పెండ్ చేయాలి
-పోలీస్ అసోసియేషన్ ఎక్కడ ఉంది?
-కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి
-ఐహెచ్ఆర్ఏ సివిల్ రైట్ ఏపి.చర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్

అనంతపురం జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్) సీఐ ఆనందరావు వైసిపినేతలు, జిల్లా ఎస్పి , డిఎస్పి ల వత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఐహెచ్ఆర్ఏ సివిల్ రైట్ ఏపి.చర్మెన్ కరణం తిరుపతి నాయుడు ఆరోపించారు.. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒత్తిడి తట్టుకోలేక ఆనందరావు చనిపోయాడని పేర్కొన్నారు. ఇది ఆత్మహత్య కాదని కాదని.. ముమ్మాటికీ హత్యేనని పేర్కొన్నారు. సిఐ ఆనందరావు దళితుడైనందునే అతన్ని వేదింపులకు గురిచేసారని పేర్కొన్నారు..సీఐ ఆనందరావు ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ ఉందని.. దానిని పోలీసులు బయట పెట్టాలన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మనవ హక్కులు హరించ బడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని పేర్కొన్నారు. పోలీస్ అసోసియేషన్ ఎక్కడ ఉంది? ఇప్పుడు ఒక సీఐ చనిపోతే అసోషియేషన్ ఎందుకు స్పందించడం లేదని తిరుపతి నాయుడు ప్రశ్నించారు.సీఐ కుటుంబ సభ్యులను ప్రభుత్వం నుంచి సహాయ, సహకారులు అందవని కుటుంబ సబ్యులను బెదిరించడం ఎంతవరకు నబవని ప్రశ్నించారు. వెంటనే అనంతపురం ఎస్పి ,డిఎస్పి లను సస్పెండ్ చేయాలని తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు. సీఐ ఆనందరావును వత్తిడికి గురి చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామని, ఈసి పట్టించుకోకపోతే హైకోర్ట్ లో పిటిషన్ వేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షం లో ఎస్పి ,డిఎస్పి లపై డిఓపి కి పిర్యాదు చేస్తామని తెలిపారు. సీఐ మృతికి పై ముగ్గురే కారణమని అందుకు నష్టపరిహారంగా ఆ ముగ్గురు కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని తిరుపతినాయుడు డిమాండ్ చేసారు.

వరంగల్ మోదీ సభకు సీఎం కేసీఆర్‌కు వెళతారా?

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 8న తెలంగాణలో పర్యటించ నున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. అనంతరం వరంగల్‌లో బీజేపీ నిర్వహించనున్న సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఇక వరంగల్‌లో నిర్వహించనున్న మోదీ సభకు తెలంగాణ సీఎం కేసీఆర్‌కు కేంద్రం ఆహ్వానం పంపింది. మరి ప్రధాని మోదీ అధికారిక కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ పాల్గొంటారా? లేదా అనే దానిపై తెలంగాణలో పెద్ద ఎత్తున ఆసక్తికర చర్చ నడుస్తోంది. చాలా కాలంగా ప్రధాని మోదీ తెలంగాణలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ హైదరాబాద్‌కు వస్తున్నారంటే.. కేసీఆర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన దాఖలాలు కూడా లేవు. జాతీయ పార్టీ ప్రారంభానికి ముందు నుంచే ప్రధాని తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాలకు కేసీఆర్ దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే తాజాగా బీజేపీపై కేసీఆర్ తన వైఖరి మార్చుకున్నట్టు తెలుస్తోంది. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు అన్నట్టుగా ఇటీవలి కాలంలో తన ప్రధాన ప్రత్యర్థి స్థానం నుంచి బీజేపీని ఆయన తప్పించారో లేదంటే.. మోదీ విషయంలో తన వైఖరే మారిపోయిందో కానీ ఇటీవల అయితే బీజేపీ లేదంటే మోదీ విషయంలో పెద్దగా కేసీఆర్ బాణాలు ఎక్కుపెట్టడం లేదు. పరిస్థితులకు అనుకూలంగా ఆయన కూడా మారినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

గుండెపోటు వస్తే సిపిఆర్ చేస్తే ప్రాణాలు కాపాడవచ్చు

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎవరైనా ఆకస్మిక గుండెపోటుకు గురైనప్పుడు సమీపంలో ఉన్న వారి వెంటనే సిపిఆర్ చేస్తే గుండె తిరిగి కొట్టుకునేందుకు, తద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉంటుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సి పి ఆర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సిపిఆర్ సులభంగా చేసేందుకు వీలున్న టెక్నిక్ అని, కానీ అదేమిటో ఎలా చేయాలో ఏ కొద్దిమందికో తప్ప చాలామందికి తెలియక పోవడం వల్ల బాధితులు కళ్ళు ఎదిటే చనిపోతున్న ఏమి చేయలేని పరిస్థితి నెలకొంటుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, స్కూల్లో, కాలేజీలలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

త్వరలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు:

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల గురించి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. త్వరలో వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల నిర్వహించాలని అదనపు జిల్లా కలెక్టర్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు.

రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనే సీఎం-భూమన

తిరుపతి, జులై 6: రానున్న ఎన్నికల్లో కూడా సీఎం జగన్మోహన్ రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగనే సీఎం అని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. స్థానిక 30వ డివిజన్, నెహ్రూ నగర్ లో గురువారం ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి బృందానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ? గడప, గడపకు మన జగనన్న ప్రభుత్వం కార్యక్రమం చాలా అద్భుతంగా జరిగిందన్నారు. జగనన్న చేసిన మంచి పనుల పట్ల ప్రజలంతా ఎంతో కృతజ్ఞత చూపుతున్నారంటే.. ఈ డివిజన్ అంతా కిక్కరిసిపోయే విధంగా ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి విచ్చేసి స్వాగతిస్తున్నారని భూమన అన్నారు. మళ్లీ జగనన్నకే ఓట్లు వేస్తామని బలంగా ప్రోత్సహిస్తూ, ఆశీర్వదిస్తున్నారని చెప్పారు.

జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు పులకింతులవుతున్న ప్రజలకు? మరోవైపు ఈర్షతో రెచ్చిపోతున్న ప్రతిపక్షాలకి మధ్య వచ్చే ఎన్నికల్లో యుద్ధం జరగనుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి మంచికి, చంద్రబాబు, అతనికి కాపు గాస్తున్న ప్రతిపక్షాల చెడుకి మధ్య జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. ప్రజలు మంచిని కోరుకుంటారే తప్ప దుర్మార్గపు పాలన అందించిన చంద్రబాబును చెడును మాత్రం కోరుకోరని స్పష్టం చేశారు. ప్రజలు ఇంత పెద్ద ఎత్తున తమను ఆశీర్వదిస్తుండడమే ఇందుకు కారణంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకు కొమ్ము కాస్తున్న ఛానళ్లలో, పత్రికల్లో ఎంత దుర్మార్గపు ప్రచారం చేసినా.. పేద ప్రజలు గుండెల్లో జగనన్నను ఎంతగా అక్కున చేర్చుకున్నారో చాలా స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. ఎంత గ్లోబల్స్ ప్రచారాలు చేసినా.. లేదంటే ఎన్ని రాతలురాసినా? జగన్ మోహన్ రెడ్డిని ఢీ కొట్టడం చంద్రబాబు నాయుడు ముఠాకు కలలోని మాటేనని భూమన ఎద్దేవా చేశారు.

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సుప్రీం కోర్టు షాక్

-అక్రమ ఆస్తుల కేసులో జగన్ సంస్థలకు ధర్మాసనం నోటీసులు జారీ

న్యూఢిల్లీ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ న్);: ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సుప్రీం కోర్టు షాకిచ్చింది. అక్రమ ఆస్తుల కేసులో జగన్ సంస్థలకు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. జగతి పబ్లికేషన్స్ భారతి సిమెంట్స్ వైకాపా పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డిలకు ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. అక్రమాస్తుల కేసులో తొలుత సీబీఐ కేసులు విచారించాలని, అప్పటి వరకు ఈడీ రిజిస్టర్ చేసిన కేసుల విచారణ ఆపాలని ట్రయల్ కోర్టును తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ ఛార్జిషీట్లపై తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల విచారణ చేపట్టాలని పేర్కొంది. ఒకవేళ సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల విచారణ సమాంతరంగా జరిపితే.... సీబీఐ కేసులపై తీర్పు తర్వాతే... ఈడీ కేసులపై తీర్పు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఆదేశించింది.సీబీఐ నమోదు చేసిన కేసులు, ఈడీ నమోదు చేసిన కేసులు సమాంతరంగా విచారణ కొనసాగించవచ్చునని సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం కొట్టివేసింది. హైదరాబాబ్ సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తుది ఆదేశాలపై 2021లో తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈడీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ సంజయ్ కరోలలతో కూడిన ధర్మాసనం సెప్టెంబర్ 5వ తేదీలోపు సమాధానం చెప్పాలని ప్రతివాదులుగా ఉన్న విజయసాయిరెడ్డి, భారతి సిమెంట్స్, జగతి పబ్లికేషన్స్‌లకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు పూర్తి స్థాయి విచారణ సుప్రీంకోర్టులో ద్విసభ్య ధర్మాసనం చేపట్టాలా.. లేక త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలన్నది ఆరోజు నిర్ణయిస్తామని ధర్మాసనం పేర్కొంటూ.. సెప్టెంబర్ 5వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేసింది. వైఎస్ భారతి రెడ్డిపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై.... ఈ కేసులతో జత పరిచి ఉన్న పిటిషన్‌ను విడిగా విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

బెంగళూరులో నేడు జరగనున్న ఐటీ హార్డ్వేర్ కోసం పి ఎల్ ఐ టు 2.0 డిజిటల్ ఇండియా డైలాగ్ సమావేశంలో ప్రసంగించనున్న సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, జులై 6: ఐటీ హార్డ్వేర్ కోసం ఇటీవలే సవరించిన ఉత్పత్తి లంకతో కూడిన ప్రోత్సాహకాల (పి ఎల్ ఐ) పథకం పై బుధవారం బెంగళూరులో జరుగనున్న డిజిటల్ ఇండియా డైలాగ్ సమావేశంలో కేంద్ర నైపుణ్యాల అభివృధిఉవ్యవస్థాపకత, ఎలక్ట్రానిక్స్ ఉ ఐ టి శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ప్రసంగించనుఈ సమావేశంలో నిపుణులు, పరిశ్రమ సంఘాల ప్రతినిధులు, స్టార్టప్ లు సహా సాంకేతిక పర్యావరణ వ్యవస్థ నుంచి వాటాదారుల ఉంటారు.అధునాతన ప్రాసెసర్ లు, మేదోసంపత్తి (ఐ పిలు), ఎంబెడెడ్ సిస్టమ్స్ అభివృద్ధిని ప్రేరేపించడం పై సమావేశం దృష్టి సారించనుంది.న్నారు.చట్టం, విధాన రూపకల్పనలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి సంప్రదింపుల పద్ధతికి అనుగుణంగా ఈ సమాలోచనలుఉంటాయి . ఉదయం బెంగళూరు చేరుకోనున్న మంత్రి మీడియా సమావేశంలో పాల్గొని అనంతరం సమావేశంలో పాల్గొంటారు.

ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఐటి హార్డ్ వేర్ భాగాలు,ఉప కూర్పు స్థానికీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఈ పథకం కింద ల్యాప్ టాప్ లు, అల్ ఇన్ వన్ పి సిలు, అత్యంత సూక్ష్మ ఫార్మ్ ఫ్యాక్టర్ పరికరాలు తయారు చేయనున్నారు. తద్వారా దేశీయ ఐ టీ హార్డ్వేర్ ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థ ను ఉత్ప్రేరకపరిచడం ద్వారా ఐ టి పరిశ్రమలో భారతీయ ఛాంపియన్ లను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

ప్రభుత్వం మే నెలలో నెలలో 17 వేల కోట్లు ఐటీ హార్డ్వేర్ కోసం పి ఎల్ ఐ 2.0 పథకాన్ని ఆమోదించింది. విలువ గొలుసులో పెద్ద పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించి, ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు 2021లో తొలిసారి ఆమోదించిన పథకం బుడ్జెట్ ను రెట్టింపు చేసింది కాగా, అమలు చేసిన తర్వాత పాల్గొనే కంపెనీలకు లభించే గరిష్ఠ ప్రోత్సాహకాల పై పరిమితి ఉంటుంది.ఈ పథకం మొత్తం ? 3.35 లక్షల కోట్ల ఉత్పత్తికి దారి తీస్తుందని, ఎలక్ట్రానిక్స్ తయారీలో ?2,430 కోట్ల అదనపు పెట్టుబడిని తీసుకురావడానికి, 75,000 అదనపు ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించగలదని అంచనా..

మహిళలపై పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే కఠిన చర్యలు

-మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరిక

విజయవాడ జూలై 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మహిళలపై పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు.

విజయవాడలో జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. "సోషల్ మీడియాలో మహిళలపై జరుగుతున్న దాడిలో సీఎం కుటుంబ సభ్యులు మహిళా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అన్న తేడా లేకుండా పోతుంది. మహిళలు అడుగు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సోషల్ మీడియాలో జరుగుతున్న దాడిపై వేలెత్తి చూపాల్సిన బాధ్యత ఉంది. మహిళల పట్ల ఇలాగే సోషల్ మీడియాలో వ్యవహరిస్తామని అంటే రోడ్డుపై తన్నులు తినే రోజులు వస్తాయి. మహిళలు కూడా సోషల్ మీడియాలో సంయమనం పాటించాలి.

అవసరం అయితే చట్టాలు, శిక్షలు మార్చాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిని వదిలి పెట్టం. మహిళలను మళ్లీ ఇళ్లకు పరిమితం చేయాలని చూస్తున్నారు. రాజకీయ పార్టీలను సెమినార్‌కు ఆహ్వానించలేదు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సెమినార్ నిర్వహిస్తున్నాం. అయినా ఎవరి గొంతు నొక్కటం లేదు. రాజకీయ పార్టీల ప్రకటనలతో, విమర్శలతో సంబంధం లేకుండా మాట్లాడితే అందరికీ స్వాగతం పలుకుతాం.

శుక్రవారం గౌరవ దినంగా పాటించాలని కోరుతున్నాం." అని వాసిరెడ్డి పద్మ తెలిపారు.

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రాజగోపాల్‌రెడ్డి

న్యూ ఢిల్లీ జూలై 5 (ఎక్స్ ప్రెస్ న్యూ న్);: మాజీ ఎంపీ రాజగోపాల్‌రెడ్డి పార్టీ వీడుతారన్న ప్రచారాలతో బీజేపీ అధిష్టానం అలర్ట్ అయింది. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రాజగోపాల్‌రెడ్డిని నియమించినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా అధికారికంగా ప్రకటించారు. ఈ లేఖను జాతీయ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ విడుదల చేశారు. ఈ లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీకి పంపించారు.

న్యూ ఢిల్లీ జూలై 5 (ఎక్స్ ప్రెస్ న్యూ న్);: మాజీ ఎంపీ రాజగోపాల్‌రెడ్డి పార్టీ వీడుతారన్న ప్రచారాలతో బీజేపీ అధిష్టానం అలర్ట్ అయింది. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రాజగోపాల్‌రెడ్డిని నియమించినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా అధికారికంగా ప్రకటించారు. ఈ లేఖను జాతీయ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ విడుదల చేశారు. ఈ లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీకి పంపించారు.

తీగ లాగితే డొంక కదిలిన సుభద్ర హత్య కేసు.. మరోసారి రీ పోస్టుమార్టం..

వరంగల్, జులై 6:ఇటీవల జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో కిడ్నాప్ మర్డర్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీ రంగనాథ్ నేతృత్వంలో ఈ కిడ్నాప్ మర్డర్ కేసు పై విచారణలో.. ప్రధాన నిందితుడు గిరబోయిన అంజయ్య సమాచారంతోనే గతంలో సుభద్రను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో రిటైర్డ్ ఎంపీడీవో హత్యతో తీగ లాగితే డొంక కదిలింది.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నక్క వానిగూడెం శివారులోని సదాశివపేటలో గతేడాది అక్టోబరులో హత్యకు గురైన గంగరబోయిన సుభద్ర మృతదేహానికి గురువారం రీపోస్టుమార్టం నిర్వహించారు. సుభద్ర హత్య కేసులో నిందితుడైన జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి భర్త గిరబోయిన అంజయ్య, సుపారీ గ్యాంగ్ ను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై విచారణ కొనసాగిస్తున్నారు. వరంగల్ సీపీ రంగ

పెంపుడు శునకాలకు ఉచిత రేబిస్ నిరోధక టీకాలు అందజేత

ఖమ్మం, జులై 6: (నేటినిజం ప్రతినిధి): రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయీస్ పాశ్చర్ జన్మదినం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జంతు సంక్రమిత వ్యాధుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు జిల్లా పశు సంవర్ధక అధికారి డా. బి. వేణు మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పశు వైద్యశాలలో పెంపుడు శునకాలకు ఉచిత రేబిస్ నిరోధక టీకాలను ఆయన అందజేశారు. విభిన్న జాతులకు చెందిన 324 శునకాలకు ఇట్టి టీకాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. హాజరైన పెంపుడు శునకాల యజమానులకు జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, నిర్ణీత గడువు లోగా టీకాలు అందించి, వ్యక్తిగత ఆరోగ్యం, ప్రజారోగ్యానికి సహకరించాలని అన్నారు. వీధి శునకాలను, ఇతర జంతువులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, స్థానిక సంస్థల ద్వారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రేబిస్ వ్యాధి లక్షణాలు, వీధి శునకాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పశు సంవర్ధక అధికారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.బి.కిరణ్ కుమార్, డా.వై.భాను, డా.ఆర్.శ్రీనివాసరావు, డా. కె.రమణి, డా.వి.అరుణ, డా.కె. కిషోర్, జూనియర్ డాక్టర్లు, పారా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు తోడ్పాటు.. సిఐ జగదీష్

కరీంనగర్, జులై 6: భవన నిర్మాణ కార్మికులకు పోలీస్ శాఖ తోడ్పాటు అందిస్తుందని సుల్తానాబాద్ సీఐ జగదీష్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించారు. కష్టతరమైన పనిచేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. త్వరలోనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు విజయేందర్, శ్రీనివాస్, అశోక్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

నడ్డాతో పురందేశ్వరి భేటి- నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్న దగ్గుబాటి

అమరావతి, జులై 6: ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా నియమితురాలైన కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి ఢిల్లీలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు.. ఆమెను ఎంపిక చేసిన సమయంలో పురందేశ్వరీ తీర్థయాత్రలలో ఉన్నారు.. నేడు ఢిల్లీకి చేరుకున్న ఆమె ఏపీ స్టేట్ చీఫ్‌గా నియమితులైన తర్వాత తొలిసారిగా ఆయనతో ఈ రోజు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియపారు.. ఇదే విషయాన్ని ట్విట్టర్ లో తెలిపారు

"నడ్డాను కలిశాను. నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాను. నాకిచ్చిన బాధ్యత విషయంలో నిబద్ధతతో పని చేస్తానని మాటిచ్చాను" అని పురందేశ్వరి ట్వీట్ చేశారు. ఏపీలో బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీ, ఆంధ్రుల ప్రయోజనాలను కాపాడేందుకు కూడా కృషి చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు.. అందరిని కలుపుకుని బిజెపిని ఎపిలో బలోపేతం చేస్తానని చెప్పారు.

'గ్రామోద్యోగ్ వికాస్ యోజన' కింద 130 మంది లబ్ధిదారులకు తేనెటీగల పెట్టెలు, పనిముట్ల పెట్టెలు పంపిణీ చేసిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్

న్యూఢిల్లీ, జులై 6:దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా, 04 జులై 2023న, 130 మంది లబ్ధిదారులకు తేనెటీగల పెట్టెలు, పనిముట్ల పెట్టెలను పంపిణీ చేశారు. కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే 'ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్' (కేవీఐసీ) దిల్లీ స్టేట్ కార్యాలయం, 'గ్రామోద్యోగ్ వికాస్ యోజన' కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

జగత్‌పూర్ గ్రామంలోని చైన్సుఖ్ వాటిక వద్ద జరిగిన ఈ వేడుకలో దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా, ఈశాన్య దిల్లీ ఎంపీ శ్రీ మనోజ్ తివారీ, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్, కేవీఐసీ ఉత్తర ప్రాంతీయ సభ్యుడు శ్రీ నాగేంద్ర రఘువంశీ, కేవీఐసీ సీఈవో శ్రీ వినీత్ కుమార్, డిప్యూటీ సీఈవో, దిల్లీ కేవీఐసీ స్టేట్ కార్యాలయం డైరెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేవీఐసీ పోషించిన కీలక పాత్ర గురించి శ్రీ వినయ్ కుమార్ సక్సేనా వివరించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మద్దతుతో, 2017లో కేవీఐసీ ప్రారంభించిన హనీ మిషన్ విజయం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు, 20 వేల మంది రైతులకు, తేనెటీగల పెంపకందార్లకు 2 లక్షల తేనెటీగ పెట్టెలు, హనీ కాలనీలను పంపిణీ చేశారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి మార్గాలను సృష్టించారు, రైతుల ఆదాయం పెరిగింది. కేవీఐసీ ద్వారా దిల్లీ గ్రామాల్లో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని, తద్వారా 'స్వయంసమృద్ధి భారత్'ను బలోపేతం చేస్తామని శ్రీ సక్సేనా స్పష్టం చేశారు.

తన నియోజకవర్గంలో చిన్న, కుటీర పరిశ్రమలను స్థాపించేలా యువతను ప్రోత్సహించేందుకు కేవీఐసీకి సహకరిస్తానని పార్లమెంటు సభ్యుడు శ్రీ మనోజ్ తివారీ సంసిద్ధత వ్యక్తం చేశారు. కేవీఐసీ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువత స్వయం ఉపాధి కల్పించుకోవచ్చని, ఇతరులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని శ్రీ తివారీ పిలుపునిచ్చారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం బలమైన, సమర్థత గల, స్వావలంబన దేశంగా మారడంలో సాధించిన పురోగతిని కేవీఐసీ ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ ప్రశంసించారు. "మేక్ ఇన్ ఇండియా", "మేక్ ఫర్ వరల్డ్" ప్రాముఖ్యత గురించి, శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "లోకల్ టు గ్లోబల్" దార్శనికత గురించి వివరించారు. "స్వయంసమృద్ధ భారత్" కార్యక్రమంలో భాగంగా, గ్రామీణ భారతదేశంలో కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేవీఐసీ నిరంతరం కృషి చేస్తోందని కుమార్ చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరం కేవీఐసీ అద్భుతమైన విజయాలు సాధించింది. సంస్థ 66 సంవత్సరాల చరిత్రలోనే అత్యధికంగా రూ.1.34 లక్షల కోట్లకు పైగా టర్నోవర్ సాధించింది.

గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై) కింద 10 మందికి 100 తేనెటీగల పెట్టెలు, హనీ కాలనీలను ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. దీంతోపాటు, శిక్షణ పొందిన 20 మందికి ప్లంబర్ పనిముట్ల పెట్టెలు, 50 మందికి పాదరక్షల మరమ్మతు పనిముట్ల పెట్టెలు అందించారు. ఈ పంపిణీ ద్వారా దిల్లీలోని జగత్‌పూర్ గ్రామానికి చెందిన 35 మంది లబ్ధి పొందారు. తోలు పరిశ్రమ కింద, ఒక స్వయం సహాయక బృందానికి తోలు పాదరక్షల తయారీ యంత్రం మరియు సంబంధిత సామగ్రిని అందించారు. దీనివల్ల 10 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరింది. న్యూఢిల్లీలోని కేవీఐసీ బహుళాంశ శిక్షణ కేంద్రంలో (ఎండీటీసీ) తోలు పాదరక్షల తయారీలో శిక్షణ పొందిన 40 మందికి ధృవపత్రాలు పంపిణీ చేశారు. దిల్లీ ప్రభుత్వం, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఉద్యోగులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరల్డ్స్ రిచెస్ట్ బిచ్చగాడిగా ముంబై వ్యక్తి..

-రోజూ భిక్షాటన చేస్తూ రోజుకు రూ.2,000కు పైనే సంపాదన

-కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లల చదువు .. ఓ డూప్లెక్స్ ఇంట్లో నివాసం

-ప్రస్తుతం అతని ఆస్తి విలువు రూ.7.5 కోట్ల వరకు

ముంబై జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రోడ్డు పక్కన, సిగ్నల్స్, బస్టాండ్, రైల్వే స్టేషన్స్, ఆలయాల వద్ద భిక్షాటన చేసుకుంటూ చాలా మంది జీవనం నెట్టుకొస్తున్నారు. వారిని చూసిన కొందరు జాలితో కొంత చిల్లర దానం చేస్తుంటారు. అలా బిచ్చమెత్తుకుంటూ జీవిస్తున్న వారిలో కూడా కొందరు కోటీశ్వరులు ఉంటారని మీరు ఎప్పుడైనా ఊహించారా..? లేదు కదా. అయితే మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి మాత్రం బిచ్చమెత్తుకుంటూ కోట్లు కూడబెట్టాడు. ఇప్పుడు ఏకంగా ప్రపంచంలోనే అత్యంత సంపన్న బిచ్చగాడిగా నిలిచి వార్తల్లోకెక్కాడు. ఇంతకీ అతను ఎవరు..? అతని రోజూవారీ సంపాదన ఎంత..? ఎన్ని కోట్ల ఆస్తులు ఉన్నాయో తెలుసుకుంటే...మహారాష్ట్ర ముంబైకి చెందిన భరత్ జైన్ బిచ్చమెత్తుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తన చదువును మధ్యలోనే ఆపేశాడు. ఆ తర్వాత భిక్షాటన మొదలు పెట్టాడు. అలా ముంబై వీధుల్లో రోజూ యాచిస్తూ వచ్చిన డబ్బునంతా రూపాయి రూపాయి దాచుకున్నాడు. అలా రోజుకు వేలల్లో సంపాదిస్తూ రూ.కోట్ల ఆస్తులు కూడబెట్టాడు. తన పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలల్లో చదవిస్తూ.. ఓ డూప్లెక్స్ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అంతేకాదు ముంబైలో పలు చోట్ల ఆస్తులను సైతం కొనుగోలు చేశాడు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ లో కూడా పెట్టుబడులు పెట్టాడు. ఈ క్రమంలో రికార్డు స్థాయిలో ఆదాయన్ని అర్జిస్తూ ఏకంగా ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన బిచ్చగాడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం అతని ఆస్తి విలువు రూ.7.5 కోట్ల వరకు ఉంటుందట.

జైన్ కు ముంబైలో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ ఉంది. దాని విలువ రూ.1.2 కోట్ల వరకు ఉంటుంది. ఇక థాణేలో రెండు షాపులు ఉన్నాయి. వీటి ద్వారా నెలకు రూ.30 నుంచి రూ.40 వేల వరకూ అద్దె రూపంలో ఆదాయం వస్తోంది. దాంతో పాటు రోజూ భిక్షాటన చేస్తూ రోజుకు రూ.2,000కు పైనే అర్జిస్తున్నాడు. అలా నెలకు రూ.60 వేల నుంచి రూ.75 వేల వరకూ సంపాదిస్తున్నాడట. మొత్తం అతని నెల ఆదాయం ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగుల జీతం కంటే ఎక్కువే మరి. ప్రస్తుతం అతను పరేల్ ప్రాంతంలో ఓ డూప్లెక్స్ ఇంట్లో భార్య, పిల్లలు, సోదరుడు, తండ్రితో కలిసి నివాసముంటున్నాడు. ఇంత సంపాదించినప్పటికీ ఇంకా అతను ఆ యాచక వృత్తిలోనే కొనసాగుతన్నాడు. కుటుంబ సభ్యులు ఆ పని మానేయమని ఎంత చెప్పినా వినట్లేదట. తనను ఇంతటివాన్ని చేసిన ఈ వృత్తిని వదిలేందుకు అతడికి ఇష్టం లేదని చెబుతున్నాడు.

బీఆర్ఎస్‌ను పాతరేసి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తాం

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు."పొత్తులు, ఒప్పందాలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాత్రమే చేసుకుంటాయి. బీజేపీపై తప్పుడు ప్రచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ పోరాటం. బీఆర్ఎస్‌ను పాతరేసి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తాం. రాష్ట్రంలో దేశంలో అధికారం పంచుకున్న చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన వారికి కేసీఆర్ మంత్రి పదవులు ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే. ఆ రెండు పార్టీల టీఎస్ఏ ఒక్కటే. భవిష్యత్‌లో బీఆర్ఎస్‌తో కలసే ప్రసక్తే లేదు. వారి సహకారం మాకు అవసరం లేదు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి తీరుతాం. ఒక్క కుటుంబం చేతిలో తెలంగాణ బంధీ అయింది." అని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు."దళిత ముఖ్యమంత్రి డబుల్ బెడ్రూం ఇళ్ళు సహా.. నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుకూలంగా బీజేపీ పరిపాలన ఉంటోంది. లక్ష్మణ్, బండి సంజయ్ నాయకత్వంలో మంచి ఫలితాలను సాధించాం. ప్రజాస్వామ్య పద్ధతిలో బీఆర్ఎస్‌ను పాతరేయటానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేయటంలో కేసీఆర్ విఫలం. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు స్థలం ఉంటోంది కానీ.. పేదలకు ఇవ్వటానికి స్థలం లేదా?. పాతబస్తీ ఫలక్‌నామా వరకు మెట్రోను ఎందుకు పొడిగించలేదో కేసీఆర్ చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవటం వలనే అనేక రైల్వే ప్రాజెక్టులు ఆగిపోయాయి. ఎస్సీ విద్యార్థులకు కేంద్రం స్కాలర్‌షిప్‌లు ఇస్తామంటే కేసీఆర్ సర్కార్ అడ్డుకుంది. దశాబ్ది ఉత్సవాలు కేసీఆర్ కుటుంబానికి మాత్రమే. వరంగల్‌లో ప్రధాన మంత్రి మోదీ పర్యటనను విజయవంతం చేయాలి." అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.

ప్రపంచ శ్రేయస్సు కోసం ఒకే కుటుంబం స్ఫూర్తితో బాధ్యతతో వ్యవహరించాలని జీ20 సభ్య దేశాలను కోరిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

ముంబై, జులై 6: విభేదాలకు అతీతంగా ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించాలని, ప్రపంచ శ్రేయస్సు కోసం ఒకే కుటుంబం స్ఫూర్తితో బాధ్యతతో వ్యవహరించాలని జీ20 సభ్య దేశాలకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపు ఇచ్చారు.

జి 20 సైన్స్ మంత్రుల సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభోపన్యాసం చేస్తూ, ప్రస్తుత కాల సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో ప్రపంచ సహకారం విజ్ఞాన భాగస్వామ్యం ప్రాముఖ్యతను భారతదేశం గుర్తించిందని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి అంతర్జాతీయ వేదికపై ఎప్పటికప్పుడు ఈ విషయాన్ని పదేపదే పునరుద్ఘాటిస్తున్నారని తెలిపారు.

సృజనాత్మక సంస్కృతిని పెంపొందించడానికి, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడానికి , అందరికీ సుసంపన్నమైన భవిష్యత్తును నిర్ధారించడానికి సమిష్టి విజ్ఞానం, నైపుణ్యం ,వనరులను ఉపయోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. సమ్మిళిత, సమాన, సుస్థిర వృద్ధిలో రాణించడానికి లోతైన ఎజెండాతో ముందుకు సాగాలని జి 20 దేశాలను మంత్రి కోరారు.

అనేక సభ్య దేశాలు తమ జాతీయ సైన్స్ శ్రేణిలో అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్నాయనే వాస్తవాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావిస్తూ, కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంలో మనం ఇటీవల చేసినట్లుగా, ఈ సమూహం ప్రధాన ప్రపంచ సవాళ్లను పరిష్కరించే సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు.

భారత్ జీ-20 అధ్యక్ష కాలం లో మెరుగైన రేపటి కోసం ప్రపంచ పరిశోధనలు, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన ఉద్ఘాటించారు.

ఇటీవలి కాలంలో, శాస్త్రవేత్తలు , పరిశోధకులు అంతరిక్ష అన్వేషణ నుండి కృత్రిమ మేధస్సు వరకు, బయోటెక్నాలజీ నుండి నానోటెక్నాలజీ వరకు అనేక విభాగాలలో అత్యాధునిక ఆవిష్కరణలు, పురోగతిలో ముందంజలో ఉన్నారని, శాస్త్రీయ అవగాహన సరిహద్దులను అధిగమించారని, మొత్తం మానవాళికి ప్రయోజనం చేకూర్చే ఆవిష్కరణలను ప్రోత్సహించారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

వాతావరణ మార్పులు, క్షీణిస్తున్న సహజ వనరుల సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటున్నందున, పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం అనివార్యమయిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. జి-20 సభ్యదేశాలు మన నెట్ జీరో లక్ష్యాలకు కట్టుబడి ఉండాలని, సుస్థిర అభివృద్ధి, పునరుత్పాదక ఇంధనంపై పనిచేయడం కొనసాగించాలని అన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో సౌర, పవన విద్యుత్ వ్యవస్థాపనల్లో ప్రపంచం గణనీయమైన వృద్ధిని సాధించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల పదార్థాలను కనుగొని, సృష్టించడానికి మన శాస్త్రవేత్తలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, దీనిని పరిశుభ్రంగా, మరింత చౌకగా, అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.

పరిశుభ్రమైన ఇంధన వనరుల వైపు మారేందుకు , స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన సామర్థ్యం కలిగిన భవనాలు , సుస్థిరమైన రవాణా వ్యవస్థలు వంటి పర్యావరణ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి జి 20 దేశాలు సాంకేతికత , ఆవిష్కరణల సామర్థ్యాన్ని ఉపయోగించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తాయని, ఉద్యోగాల సృష్టికి కొత్త మార్గాలనుసృష్టిస్తాయని ఆయన పేర్కొన్నారు.

తుఫాను, సునామీ, కొండచరియలు విరిగిపడటం, అడవి మంటలు, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం వంటి వివిధ ప్రకృతి విపత్తులను అంచనా వేయడానికి, పర్యవేక్షించడానికి జి -20 దేశాలు అధునాతన అంతరిక్ష సాంకేతికతలను కలిగి ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞాన ఉత్పత్తులను జి -20 దేశాలు తమవెలుపలి దేశాలతో కూడా పంచుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. తద్వారా వారు ఇటువంటి విపత్తుల నుండి తమను తాము మెరుగ్గా సిద్ధం చేసుకోవచ్చని అన్నారు. .

క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్రిప్టోగ్రఫీ , క్వాంటమ్ అల్గారిథమ్ లను అన్వేషించడం జి -20 పరిశోధన ఎజెండా తదుపరి స్థాయి అని భారత సైన్స్ మంత్రి ప్రతినిధులకు చెప్పారు. క్వాంటమ్ టెక్నాలజీ ఆధారిత ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, సుస్థిర అభివృద్ధికి తోడ్పడే ప్రముఖ దేశంగా అనేక ఆర్థిక వ్యవస్థలను తీర్చిదిద్దడానికి శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన - అభివృద్ధిని పెంచాలని మనం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు జన్యు పరిశోధన , బయోటెక్నాలజీకి గణనీయమైన సహకారం అందించారని, పరిశోధకులు వ్యాధుల జన్యు ఆధారాన్ని అధ్యయనం చేయడం, వ్యక్తిగతీకరించిన వైద్య విధానాలను అభివృద్ధి చేయడం, జన్యు ఇంజనీరింగ్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారని అన్నారు.ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడానికి , జన్యువరమైన రుగ్మతలను పరిష్కరించడానికి ఈ ప్రయత్నాలు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. రోగనిరోధక శక్తి మన ఆరోగ్యం , ఆహారంతో నేరుగా ముడిపడి ఉన్నందున, మందులకు బదులుగా మనం తినే ఆహారం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి అనేక వ్యవస్థలు మనలను ప్రోత్సహిస్తాయని మంత్రి అన్నారు.

ప్రపంచంలో ఫిన్ టెక్ ఎకోసిస్టమ్స్ విపరీతంగా పెరిగాయని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. కొన్ని ఆర్థిక వ్యవస్థలు వర్చువల్ కరెన్సీలను అవలంబించగా, మరికొన్ని దేశాలు పెద్ద ఎత్తున వర్చువల్ లావాదేవీలను ఉపయోగిస్తున్నాయి.

ప్రపంచం వేగవంతమైన డిజిటల్ మార్పును చూస్తున్నందున, సైబర్-భద్రత కీలక దృష్టిగా మారింది, హ్యాకర్లకు విచ్ఛిన్నం చేయడం కష్టమైన అల్గారిథమ్ లను అభివృద్ధి చేయాలని శాస్త్రీయ సమాజానికి మంత్రి పిలుపునిచ్చారు.

సైబర్ సెక్యూరిటీస్ట్రక్చర్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, కీలకమైన డిజిటల్ ఆస్తులు, డేటాను రక్షించడానికి అధునాతన వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఈ పరీక్షా సమయాల్లో, ప్రపంచంలో అనేక టెక్నాలజీ ఆధారిత స్టార్టప్ లు కూడా పెరిగాయని, ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వ్యవసాయం , విద్యతో సహా వివిధ రంగాలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఈ కంపెనీలు రాణించాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. నిర్ణయం తీసుకునే ప్రక్రియలను మెరుగు పరచడానికి, ఉత్పాదకతను పెంచడానికి , వివిధ పరిశ్రమలలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్ అనుసంధానం సహాయపడిందని ఆయన అన్నారు.

ఖనిజ వనరులు, ఇంధన పరిష్కారాలు, సముద్ర ఆహారం పరంగా మన మహాసముద్రాలు , సముద్రాల అపారమైన సామర్థ్యం గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ జి 20 ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. చేపలను పెంపకం, సముద్ర పరిశోధన, తీరప్రాంత పర్యాటకం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి అందరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు.

బ్లూ ఎకానమీ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, ఆర్థిక అభివృద్ధిని సుస్థిరమైన , బాధ్యతాయుతమైన రీతిలో నడిపిస్తూ మన మహాసముద్రాల సంపదను పరిరక్షించి వచ్చని ఆయన అన్నారు.

'మన మహాసముద్రాలలో పెరిగిన ప్లాస్టిక్ లు, మైక్రోప్లాస్టిక్స్ గురించి కూడా మనం ఆందోళన చెందుతున్నాము, అనేక సముద్ర జీవులు వాటిని తింటాయి. అవి ఇది మన ఆహార గొలుసులోకి ప్రవేశించినప్పుడు చూపే ప్రభావం మనం దృష్టి పెట్టాల్సిన మరొక ముఖ్యమైన అంశం' అన్నారు.జి20 సభ్యదేశాల్లో కొందరు నీటి ఎద్దడి, నీటి నాణ్యత సవాళ్లను ఎదుర్కొంటుండగా, మరికొందరు ఆ దిశగా అడుగులు వేస్తున్నారని జితేంద్ర సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కచ్చితమైన నీటి పారుదల, నీటి శుద్ధి వ్యవస్థలు, డీశాలినేషన్ పద్ధతులు, మురుగునీటి శుద్ధి సాంకేతిక పరిజ్ఞానం వంటి వినూత్న స్వచ్ఛమైన నీటి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంచి అమలు చేయాలన్నారు.

మరింత సుస్థిర భవిష్యత్తు దిశగా మనం పయనిస్తున్నప్పుడు, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించే , వనరుల సామర్థ్యాన్ని పెంచే వినూత్న విధానాలను అన్వేషించడం చాలా ముఖ్యమని మంత్రి అన్నారు.

వ్యర్థాలను తగ్గించడం, విలువైన వస్తువులను రీసైక్లింగ్ చేయడం ,ఆర్థిక వృద్ధికి స్థిరమైన , పునరుత్పత్తి విధానాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించే బయో రంగంలో సర్క్యులర్ ఎకానమీ సూత్రాలను అవలంబించడం ప్రాముఖ్యతను గుర్తించామని ఆయన తెలిపారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్ డీజీ) సాధించే దిశగా పురోగతిని ముందుకు తీసుకెళ్లే యాక్సిలరేటర్లుగా లైఫ్ స్టైల్ ఫర్ ది ఎన్విరాన్ మెంట్ (ఎల్ఐఎఫ్ఇ) ను స్వీకరించడంలో పరిశోధన, ఆవిష్కరణల పాత్రను కూడా తాము గుర్తిస్తున్నామని, వాటిని ప్రోత్సహించే చర్యలకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని ఆయన చెప్పారు.

జి 20 రీసెర్చ్ మినిస్టర్స్ మీటింగ్ లో డాక్టర్ జితేంద్ర సింగ్ తన ముగింపు ప్రసంగంలో, ఆర్ ఐఐజి సమావేశాలలో, సభ్య దేశాలు ఇంధన పదార్థాలు , పరికరాలకు సంబంధించిన సవాళ్లు, సౌర శక్తి వినియోగం , ఫోటోవోల్టాయిక్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ కోసం మెటీరియల్స్ ,

ప్రక్రియలు; కొత్త వనరులు- సమర్థవంత మైన, సుస్థిరమైన , మరింత సర్క్యులర్ వృత్తాకార జీవ-ఆధారిత సాంకేతికతలు, ఉత్పత్తులు , సేవలను సృష్టించడంలో పరిశోధన, అభివృద్ధి , ఆవిష్కరణల పాత్ర వంటి విధాన సమస్యలు; బ్లూ ఎకానమీ సైన్స్ , సర్వేసులను అర్థం చేసుకోవడం; బ్లూ ఎకానమీ రంగాలు - అవకాశాలు; పరిశీలనా డేటా , సమాచార సేవలు; సముద్ర పర్యావరణ వ్యవస్థలు , కాలుష్యం; బ్లూ ఎకానమీ నిర్వహణ- దృక్పథాలు; తీర , సముద్ర ప్రాదేశిక ప్రణాళిక; సముద

మనఊరు-మనబడి అభివృద్ధిపనులు త్వరగా పూర్తిచేయాలి: స్నేహాలత మొగిలి

ఖమ్మం, జులై 6: (నేటినిజం ప్రతినిధి): మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు. గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అధికారులతో మన ఊరు-మన బడి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, బిసిలకు ఆర్థిక సహాయంలపై సమీక్షించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో మండలం వారిగా చేపట్టిన పనులు, పూర్తయి పునఃప్రారంభం అయిన పాఠశాలలు, ఇంకనూ పూర్తి కాని పనుల గురించి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనుల పూర్తికి చాలా సమయం తీసుకున్నట్లు, రోజువారి పర్యవేక్షణ చేసి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో మంచి వాల్ పెయింటింగ్ కి అనువుగా ఉన్న పాఠశాలలు గుర్తించి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వాల్ పెయింటింగ్ పనులను స్థానిక సంస్థల ద్వారా చేపట్టాలన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల విషయమై ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల పనులకు సంబంధించి చర్యలుచేపట్టాలన్నారు. మంజూరు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనుల ప్రారంభానికి సమస్యలు ఉంటే, సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. బిసి లకు రూ. లక్ష ఆర్థిక సహాయానికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిడిఓలు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొలి త్రైమాసికంలో ఉత్పత్తి- అమ్మకాలలో గతంలో కన్నా అత్యుత్తమంగా రాణించిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ, జులై 6:ఆర్థిక సంవత్సరం 2023-24 (క్యు1) తొలి త్రైమాసికం లో ఉత్పత్తి, అమ్మకాల పరంగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ ఎ ఐ ఎల్) రికార్డు స్థాయి పనితీరును ప్రదర్శించింది.

హాట్ మెటల్, ముడి ఉక్కుతో పాటుగా వరుసగా 5.0637 (ఎంటి),4.667 ఎంటి ,4,405 ఎంటీ విక్రయించ తగిన ఉక్కు ఉత్పత్తి చేసి తొలి త్రైమాసికంలో ఉత్తమ ఫలితాలు సాధించింది. ఈ గణాంకాలు గతంలోని ఉత్తమ ఫలితాలతో పోలిస్తే వరుసగా ఏడు శాతం, 8 శాతం, 8% తో గణనీయమైన వృద్ధిని సూచిస్తున్నాయి

తొలి త్రైమాసికం లో 3.9 ఎంటీల అమ్మకాల పరిమాణాన్ని సాధించడం ద్వారా తన అత్యధిక అమ్మకాల పనితీరును ప్రదర్శించింది. తద్వారా సి పి ఎల్ వై కంటే దాదాపు 24% శాతం వృద్ధిని సాధించింది. సామర్థ్య తన సామర్థ్యాన్ని గరిష్టంగా వినియోగించుకోవడం, వినియోగదారుల డిమాండ్ డిమాండ్ ను తీర్చడం దృష్టిని పెట్టి సెయిల్ రికార్డు ను బద్దలు చేసే పనితీరును ప్రదర్శించింది.

మన ఊరు మనబడి పనుల వేగం పెంచాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

- ఎఫ్టీవోలు అప్లోడ్ చేయడంలో అలసత్వం వహిస్తే సహించబోం
- ఆగస్ట్ 15 లోపు మన ఊరు మనబడి పనులన్నీ పూర్తి కావాలి
- పీహెచ్సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలి
- జి పి బిల్డింగ్స్ గ్రౌండింగ్ వారం లోపు పూర్తి కావాలి

సంగారెడ్డి, జూలై 6(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మన ఊరు -మన బడి, పీహెచ్సీ, సబ్ సెంటర్ బిల్డింగ్స్,గ్రామ పంచాయతీ భవనాల గ్రౌండింగ్, ఎస్ డి ఎఫ్ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మన ఊరు మన బడి కింద 441 పాఠశాలలో వివిధ పనులు చేపట్టగా, ఇప్పటివరకు 126 పాఠశాలలు పూర్తయ్యాయన్నారు. నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నప్పటికీ పనులు నత్త నడకన కొనసాగుతుండడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోపు అన్ని పనులు పూర్తి కావాలన్నారు. పూర్తయిన పాఠశాలలను ప్రారంభించాలన్నారు. అన్ని పాఠశాలల గ్రౌండింగ్ పూర్తి కావాలని, ఎంఈఓ, ఎంపిఓలను కోఆర్డినేట్ చేసుకోవాలని ఏఈలకు సూచించారు. డి ఆర్ డి ఓ, డి పి ఓ, డిఈ ఓ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ఈ ఈ లు వారి వారి సిబ్బందితో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, నిర్ణీత సమయంలో గా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన పనులకు రికార్డ్ చేసి,ఎఫ్ టి ఓ లు అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రాపర్ గా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ వారీగా, మండలం వారీగా నివేదికలు ఉండాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీహెచ్సీ, సబ్ సెంటర్ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొత్తగా మంజూరైన గ్రామపంచాయతీ భవనాల గ్రౌండింగ్ వారంలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎఆఈ)క్రింద చేపట్టిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు రికార్డు చేయాలని, ఇంకా ప్రారంభించని పనులన్నింటిని గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఏఈ లు, డిఈలు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల కింద చేపట్టిన ఆయా పనులను పూర్తి చేయడం పై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఇఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ఈ ఈలు, డి ఈ లు, ఏ ఈ లు, ఎంఈఓ లు, ఎంపీఓ లు, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటప్పయ్య మృతదేహానికి ఘననివాళులు

ఖమ్మం, జులై 6: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం అమ్మపాలెంగ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గునిగంటి వెంకటప్పయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పెద్దమనగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, నాయకులు పొట్లపల్లి శేషగిరి రావు, కొనకంచి మోష, కోసూరి శ్రీను, నరసింహారెడ్డి, పొట్లపల్లి హుస్సేన్, కోసూరి నాగేశ్వరావు, రంజిత్, కట్కూరి నరసింహారావు, పాపకంటి చినబాబు తదితరులు ఉన్నారు.

జగన్ తో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి భేటీ..

అమరావతి, జులై 6: ఏపీ ముఖ్యమంత్రి జగన్ తో తెలంగాణ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాన్ రెడ్డి భేటీ అయ్యారు. తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి సీఎంతో భేటీ అయ్యారు. ఏపీ సీఎంతో పొంగులేటి భేటీ ఆసక్తికరంగా మారింది. తెలంగాణలోని రాజకీయ పరిణామాలపై ఇద్దరు చర్చించినట్లు సమాచారం.. ఇటీవల ఖమ్మంలో జరిగిన రాహుల్ గాంధీ సభలో పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్న పొంగులేటి వైసిపి అధినేత జగన్ ను కలవడం విశేషం..

పొంగులేటి వైసిపి టిక్కెట్ పై పోటీ చేసి ఖమ్మం ఎంపిగా గెలుపొందారు.. ఆ తర్వాత ఆయన ఆ పార్టీకి దూరమై బిఆర్ఎస్ లో చేరారు.. ఆ పార్టీకి గుడ్ బై చెప్పి ఇప్పుడు హస్తం గూటిలో ఉన్నారు..ఈ నేపథ్యంలో జగన్ తో ఆయన భేటి రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చంచనీయంగా మారింది.. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్టు వార్తలు వినవస్తున్నాయి..

కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా క్రీడా వేడుకలు

- శాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ నగర ఖ్యాతి మరింత ఇనుమడిరపు చేయడానికి నిరంతర కృషి చేస్తున్న యూత్ ఐకాన్ 'కేటీఆర్' గారి బర్త్‌డే సందర్భంగా క్రీడా వేడుకల్ని ఘనంగా నిర్వహించడానికి, క్రీడా సంఘాలు ముందుకు రావడం హర్షనీయమని స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు.వివిధ వర్గాలలో క్రీడల పట్ల ఆసక్తి కల్పించి, రాష్ట్రంలో మంచి క్రీడా వాతావరణం తీసుకురావడానికి స్పోర్ట్స్ అథారిటి చేస్తున్న ప్రయత్నాలకు క్రీడా సంఘాలు సహకరిస్తూ, వివిధ ప్రతిపాదనలతో ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు.ఈ నెల 24వ తేదిన మున్సిపల్, ఐటి శాఖ మంత్రి వర్యులు కె.టి.రామారావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని, క్రీడా సంఘాలు స్పోర్ట్స్ అథారిటి సమన్వయంతో 'తెలంగాణ క్రీడా వేడుక'ను ఘనంగా నిర్వహిస్తామని ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తెలిపారు. ఈరోజు తెలంగాణ సైక్లింగ్, రోలర్ స్కేటింగ్, రెజ్లింగ్ అసోసియేషన్‌ల రాష్ట్ర ప్రతినిధులు ఎల్‌బి స్టేడియంలో సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గారి కార్యాలయంలో సమావేశమై మంత్రి కేటీఆర్ గారి జన్మ దినోత్సవం సందర్భంగా క్రీడా వేడుకల్ని నిర్వహించడానికి సహకరించాలని ఛైర్మన్‌కు విన్నపం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ గారు మాట్లాడుతూ క్రీడా ప్రేమికుడైన 'యూత్ ఐకాన్' మంత్రి కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా క్రీడా వేడుకల్ని నిర్వహించాలన్న ప్రతిపాదన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని, సంఘాల ఆధ్వర్యంలో జరిగే క్రీడల్ని ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఈ క్రీడా వేడుకల్ని నిర్వహించడానికి తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు. క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ గారి సహకారంతో సైక్లింగ్, రోలర్ స్కేటింగ్, రెజ్లింగ్ (మహిళలు) పోటీలు నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటి తరపున ఆయా క్రీడా సంఘాలకు సంపూర్ణంగా సహకరిస్తామని ఆయన తెలిపారు. వారి సూచనల మేరకు ఈ క్రీడల్ని దిగ్విజయం చేయడానికి సాట్స్ సంపూర్ణంగా సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. మల్లారెడ్డి, దత్తాత్రేయ, తెలంగాణ ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమ్‌జాబీన్ ఓమర్ (జాఫర్‌భాయి), కె. సర్సింగ్‌రావ్, రోలర్ స్కేటింగ్, అసోసియేషన్ ప్రతినిధులు, కుషాల్‌రాయ్ మహేందర్, ధర్మెందర్‌సింగ్‌లు పాల్గొన్నారు.

జూలై 18న ఎన్డీయే కీలక సమావేశం

-ఈ సమావేశానికి ఏపీ నుంచి హాజరవుతున్న టీడీపీ

అమరావతి జూలై 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జూలై-18న ఎన్డీయే కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఏపీ నుంచి టీడీపీ హాజరవుతోంది. ఇప్పుడీ వార్త జాతీయ మీడియాతో పాటు తెలుగు రాష్ట్రాల ప్రముఖ చానెళ్లలో ప్రధాన వార్తగా నిలిచింది. గతంలో ఎన్డీఏ నుంచి బయటికి వచ్చిన తర్వాత ఈ రెండు పార్టీల మధ్య అంతగా సత్సంబంధాలు నడవలేదు. అయితే ఏపీలో ముందస్తు ఎన్నికలు జరగబోతున్నాయని వార్తలు వస్తుండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. సరిగ్గా ఇదే సమయంలో ఎన్డీయే సమావేశం జరుగుతుండటం.. ఈ సమావేశానికి టీడీపీ హాజరుకానుండటంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోంది. అయితే ఈ సమావేశం తర్వాత ఎన్డీఏలో చేరికపై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నిన్న, మొన్నటి వరకూ బీజేపీతో వైసీపీ అంటకాగుతోందని ఏ నోట చూసినా.. వార్తల్లో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది. అయితే ఇప్పుడు సడన్‌గా ఎన్డీఏ సమావేశానికి టీడీపీ వెళ్తుండటంతో ఇప్పుడిదే హాట్ టాపిక్ అయ్యింది. కాగా.. ఎన్డీఏ సమావేశానికి టీడీపీతో పాటు ఎల్‌జేపీ, అకాలీదళ్ తదితర పార్టీలు కూడా హాజరుకాబోతున్నాయి. మరోవైపు.. ఇప్పటికే ఎన్డీఏ ఉన్న భాగస్వామ్యపక్షాలతో పాటు కొత్తగా కూటమిలోకి తీసుకునే వారికి కూడా సమావేశానికి హాజరుకావాలని బీజేపీ అగ్రనాయకత్వం నుంచి ఆహ్వానాలు వెళ్లాయి. ఈ క్రమంలోనే టీడీపీ, శిరోమణి అకాలీదళ్, లోక్ జనశక్తి (పాశ్వాన్) పార్టీలు సహా మరికొన్ని పార్టీలకు ఆహ్వానం అందినట్లు జాతీయ మీడియాలో ప్రత్యేక కథనాలు హోరెత్తుతున్నాయి. 18న ఢిల్లీలోని అశోకా హోటల్‌లో ఈ కీలక సమావేశం జరగబోతోంది. లోక్‌సభ ఎన్నికలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అందుకే.. కేంద్ర, రాష్ట్రాల పార్టీలో మార్పులు, చేర్పులు చేశాక ఎన్డీఏ విస్తరణకు కసరత్తు పూర్తి చేసిన తర్వాతే ఇలా సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ముఖ్యులు కార్యాచరణకు పూనుకున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల పార్టీల అధ్యక్షులను మార్చిన బీజేపీ పెద్దలు.. రెండు మూడ్రోజుల్లో కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చేయబోతున్నారు. ఈ కీలక సమావేశానికి లోపే మార్పులు, చేర్పులు జరగాలని.. వీలైతే కొత్తగా ఎన్డీఏలో చేరే ఒకట్రెండు పార్టీలకు కూడా కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కూటమిని ఏర్పాటు చేసేందుకు విపక్షాలు ప్రయత్నాలు ప్రారంభించిన వేళ ఎన్డీఏ ఇలా పార్టీలను ఆహ్వానించి మరీ సమావేశం ఏర్పాటు చేయడం పెద్ద చర్చకే దారితీసింది. అయితే ఈ సమావేశానికి ఇంకా ఎన్ని పార్టీలు హాజరువుతాయి..? ఇంకా ఎవరెవరితో బీజేపీ అగ్రనాయకత్వం సంప్రదింపులు జరుపుతోంది..? ఫైనల్‌గా ఏం జరుగుతుందనే విషయాలు తెలియాలంటే 18వ తారీఖు వరకు వేచి చూడాల్సిందే మరి.

హైదరాబాద్‌లో పిన్‌కోడ్ యాప్‌తో ఆహార పదార్థాలు ఆర్డర్..

హైదరాబాద్, జులై 6: మహానగరంలో తమ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఓఎన్డీసీ వేదికలో అభివృద్ధి చేసిన స్థానిక షాపింగ్ యాప్ పిన్‌కోడ్ ప్రకటించింది. హైదరాబాద్‌లోని వినియోగదారులు ఇప్పుడు పిన్‌కోడ్‌లో తమకు వచ్చిన స్థానిక దుకాణాలు, రెస్టారెంట్లన్నిటి నుండి కిరాణా సరకులు, ఆహార పదార్థాలను ఆర్డర్ చేయడం వీలవుతుంది.ఈసందర్భంగా పిన్‌కోడ్ జనరల్ మేనేజర్ లలిత్ సింగ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో తమ సేవలు ప్రారంభించడం తమకు ఎంతో ఉత్కంఠగా ఉందన్నారు. తొలి నాళ్లలో లభించిన స్పందన, వేగవంతంగా వినియోగదారులు పిన్‌కోడ్ ను స్వీకరించడం తమ సేవలను విస్తరించడానికి అవసరమైన నమ్మకాన్ని తమకు కలుగజేసిందన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మెమద్దతుకు పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, జులై 6: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో పారిశుద్ధ కార్మికులు నిర్వహించిన సమ్మెకు మద్దతుగా పరికపల్లి శ్రీనివాస్ హాజరై వారి సమస్యలపై ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పెద్దమునగాల గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను చిన్న చూపు చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు మురికిని శుభ్రం చేస్తూ డ్రైనేజ్ లు చెత్త సేకరణ కరోనా టైంలో వారు ఏనలేని సేవలు అందించారని వారికి వేతనం కంటితుడుపుగా వెయ్యి రూపాయలు పెంచడం చాలా బాధాకరమని ఈ ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు అన్యాయం చేస్తుందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల పట్ల శ్రద్ధ వహించి వెంటనే వేతనం19500రూపాయలు ఇవ్వలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని తొలగించి పర్మినెంట్ చేయాలని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి మరణిస్తే10లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని డిమాండ్ చేశారు. ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ ని నమ్మే పరిస్థితిలో లేరని ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర నాయుడు, పావగంటి చిన్నబాబు, కాపూరి శ్రీను, కతుకురు నరసింహారావు, రంజిత్, పారిశుద్ధ కార్మికులు తదితరులు ఉన్నారు.

ఎంఎస్ చట్టం 2013 అమలు తీరుపై సమీక్షించేందుకు సెంట్రల్ మానిటరింగ్ కమిటీ 8వ సమావేశం నిర్వహించిన కేంద్ర సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జులై 6:కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన, న్యూఢిల్లీలోని డా.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో సెంట్రల్ మానిటరింగ్ కమిటీ 8వ సమావేశం జరిగింది. "మరుగుదొడ్ల పూడికతీత పనుల్లో మానవ ఉపాధి నిషేధం, వారి పునరావాస చట్టం, 2013" (ఎంఎస్ చట్టం, 2013) అమలు తీరును ఆయన సమీక్షించారు. ఈ బిల్లును 2013 సెప్టెంబర్‌లో పార్లమెంటు ఆమోదించింది, 2014 డిసెంబర్‌లో చట్టంగా మారి అమల్లోకి వచ్చింది. మురుగు ఉ మరుగుదొడ్ల పూడికతీత పనులను మనుషులతో చేయించడాన్ని పూర్తిగా నిర్మూలించడం, గుర్తించిన కార్మికులకు సమగ్ర పునరావాసం కల్పించడం ఈ చట్టం లక్ష్యం. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ రాందాస్ అథవాలే, నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారీస్ అధ్యక్షుడు, డీవోఎస్‌జేఈ కార్యదర్శి, రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు/కార్యదర్శులు, కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు/కమిషన్ల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

మురుగు ఉ మరుగుదొడ్ల పూడికతీత, వాటికి సంబంధించిన పనులను ఇప్పటికీ చేస్తున్న కార్మికుల సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ 24.12.2020న ప్రారంభించిన మొబైల్ యాప్ ''స్వచ్ఛత అభియాన్''పై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరుగుదొడ్ల పూడికతీత, వాటికి సంబంధించిన పనులను మానవీయంగా ఇప్పటికీ చేస్తున్న కార్మికుల గురించి ఎవరికి సమాచారం తెలిసినా ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. గత మూడేళ్లుగా ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ప్రతి అంశాన్ని వ్యక్తిగతంగా శోధించామని, మనుషులతో అలాంటి పనులు చేయిస్తున్నట్లు ఆధారాలు దొరకలేదని కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది.

స్వచ్ఛ భారత్ అభియాన్ కింద చాలా వరకు మరుగుదొడ్లను శానిటరీ లెట్రిన్‌లుగా మార్చడంతో మనుషులతో పూడికతీత సమస్య తొలగిపోయిందని కమిటీ పేర్కొంది. ప్రస్తుతం, మనుషులతో అలాంటి పనులు చేయిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు.

మనుషులతో మరుగుదొడ్ల పూడికతీత లేని ప్రాంతంగా తమ జిల్లాను ప్రకటించాలని అన్ని రాష్ట్రాలు/జిల్లాలకు కమిటీ సూచించింది. ఇప్పటి వరకు, దేశంలో ఉన్న 766 జిల్లాల్లో 520 జిల్లాల నుంచి అటువంటి నిర్ధరణ అందింది. మిగిలిన జిల్లాలు దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది.

మరుగుదొడ్ల పూడికతీత కార్మికులకు సంబంధించి, కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ 2013, 2018 సంవత్సరాల్లో రెండు సర్వేలు ప్రారంభించిందని కమిటీకి తెలియజేశారు. ఈ సర్వేల ద్వారా 58,098 మంది కార్మికులను గుర్తించి, వాళ్లందరికీ ఏకకాల నగదు సాయం కింద రూ. 40,000 అందించారు. వారిలో 22,294 మందికి/ఆధారపడిన వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించారు. స్వయం ఉపాధి ప్రాజెక్టుల కోసం బ్యాంకు రుణాలు పొందిన 2,313 మంది కార్మికులు/ఆధారపడిన వాళ్లకు మూలధన రాయితీ విడుదల చేశారు. మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత సమయంలో మరణాలను తగ్గించడానికి మరో 641 మంది కార్మికులు/వారిపై ఆధారపడిన వారికి పారిశుద్ధ్య సంబంధిత ప్రాజెక్టుల కోసం మూలధన రాయితీలు మంజూరు చేశారు.

మురుగు కాల్వలు లేదా సెప్టిక్ ట్యాంకుల శుభ్రతకు సంబంధించిన అన్ని పనులను యంత్రాలతో చేయించేలా, తగిన జాగ్రత్తలు పాటించేలా చేయడంపై ఇప్పుడు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు కమిటీకి తెలియజేశారు.

మురుగు కాల్వలు లేదా సెప్టిక్ ట్యాంకులను యాంత్రికంగా శుభ్రపరచడం, ఎంఎస్ చట్టం, ఎంఎస్ నిబంధనల గురించి మున్సిపాలిటీల సిబ్బంది, కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించడానికి 'నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ ఉ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఇప్పటి వరకు 1,177 కార్యశాలలు నిర్వహించింది.

ప్రమాదకరంగా శుభ్రం చేయడం, ఈ క్రమంలో సంభవించే కార్మికుల మరణాలను ఆపడానికి, వారి భద్రత ఉ గౌరవాన్ని పెంచడానికి కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ, కేంద్ర గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కలిసి 'నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్' (నమస్తే) అనే పథకాన్ని రూపొందించాయి. 2025-26 వరకు, మూడేళ్లలో దేశంలోని 4800 పైగా పట్టణ స్థానిక సంస్థల్లో (యూఎల్‌బీలు)లో నమస్తే పథకాన్ని అమలు చేయడానికి రూ.349.70 కోట్లు కేటాయించారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్రాలు/యూటీలు, యూఎల్‌బీలు తీసుకోవాల్సిన చర్యలు ఇవి:నమస్తే పథకంలోని ప్రతి అంశాన్ని కమిటీ గుర్తించింది. మురుగునీరు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయడానికి సాంకేతిక పరికరాలను ప్రతి స్థానిక యంత్రాంగం ఉపయోగించుకునేలా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించింది.

భద్రత పరమైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల కార్మికుల మరణం సంభవిస్తే, బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపు వేగంగా జరుగుతుందని, ఆ తరహా నిర్లక్ష్యానికి కారణమైన సంస్థపై ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూస్తామని వివరించారు. మరణ సంఘటనలు తగ్గుముఖం పట్టాయని కమిటీ గుర్తించింది, సున్నా మరణాల లక్ష్యాన్ని వీలైనంత త్వరగా సాధించాలని ఆదేశించింది.

25ఏళ్లకు సరిపడే అభివృద్ధి ఐదేళ్లలోనే పూర్తి .. మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 6: (నేటినిజం ప్రతినిధి): 25ఏళ్లకు సరిపడే అభివృద్ధి కేవలం గడచిన ఐదేళ్లలో పూర్తి చేయగలిగామని అది తెలంగాణ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో డీఎంఎఫ్ టీ, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. డీఎంఎఫ్ టీ నిధులు రూ.90 లక్షలతో శంకుస్థాపన, సుడా నిధులు రూ.60లక్షల

పశువుల నుండి మనుష్యులకు సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, జులై 06 (నేటినిజం ప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరము జూలై 6న జరుపుకునే 'జునోసిస్' దినోత్సవాన్ని గురువారం అంబేద్కర్ స్టేడియం, సంగారెడ్డి లోని పశు సంవర్ధకశాఖ మరియు నవోదయ వెటర్నరి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమమును రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చింతా ప్రభాకర్, మున్సిపల్ ఛైర్ పర్సన్ విజయలక్ష్మి , అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. వసంత కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పశువుల నుండి మనుష్యులకు సంక్రమించే వివిధ రకాల వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పశువుల నుండి మనుష్యులకు సంక్ర మించు వ్యాధుల వల్లు ప్రజలు అవగాహన కలిగి అగ్రమత్తంగా ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు తగిన సమయంలో యాంటిరేబిస్ టీకాలు వేయించాలని, అందుకు పశుసంవర్ధక శాఖ సహాయం తీసుకోవాలని సూచించారు.

మున్సిపల్ ఛైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతు జూనోటిక్ వ్యాధులలో ప్రాణాంతక మైన వ్యాధి రెబిస్ వ్యాదాని,ఈ వ్యాధి రాకుండా పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. వసంత కుమారి మాట్లాడుతూ పశువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధులలో పిచ్చికుక్క వ్యాధి అతి భయంకరమై నదని, ఇది సూక్ష్మాతి సూక్ష్మమైన వైరస్ వల్ల ప్రబలుతుందని తెలిపారు. ఈ వ్యాధికి చికిత్సలేదని కేవలం నివారణ చర్యలు మాత్రమే సాధ్యమని చెప్పారు.

కుక్కలను పెంచే యజమానులు ప్రతి యేట వారి పెంపుడు కుక్కలకు తప్పని సరిగా రేబీస్ టీకా వేయించుకోవాలని కోరారు. వీధి కుక్కల సంఖ్య అనిమల్ బర్త్ కంట్రోల్ కింద వాటికి అదుపులో ఉంచేదుకు వాటికి పునరుత్పత్తి జరగకుండా వాటి సంఖ్య పెరగకుండా చూడటం జరుగుతుందన్నారు. ఇదే విధంగా బ్రూసెల్లోసిస్, క్షయ, ఆంత్రాక్స్, బర్డ్ ఫ్లూ మొదలైన వ్యాధులు పశువుల నుండి మనుషులకు ప్రబలుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో 310 కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్య క్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, డా. అరుణశ్రీ, డా. పవన్ కుమార్, డా. పల్లవి, ఎయా కనకలక్ష్మి, జెవి ఓ , ఎం యోగేష్, మరియు పశువైద్య సిబ్బంది, నవోదయ వెటర్నరీ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ ప్రారంభించిన జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్..

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ఏ. రమేశ్ కుమార్, స్పెక్టోరియల్ ఆఫీసర్ పద్మజ గురువారం రోజున జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల నందు మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిరిసిల్ల వారి సౌజన్యంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ ను జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిరిసిల్ల వారి సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల నందు హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

పిల్లల వైద్య నిపుణులు డాక్టర్లు మధు కిరణ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీనాథ్ దాదాపు300 మంది విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కార్యక్రమానంతరం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, స్పెక్టరియల్ ఆఫీసర్ పద్మజ, డాక్టర్ మధు కిరణ్ మరియు శ్రీనాథ్ మహంకాళి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సుహాసిని శాలువతో సత్కరించి రాజన్న ప్రసాదం అందజేశారు.

ఇట్టి కార్యక్రమంలో శిరిష హాస్పిటల్ సిబ్బంది, జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల సిబ్బంది, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పాల్గొన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికిచెందినరజితఇటీవల ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకొని మరణించగా, అలాగేఅనారోగ్యనీతో మరణించిన ఊరగొండ వెంకటేశం(42),"ఆరె ప్రశాంత్" (30) వేములవాడ రూరల్ మండలం లింగం పెల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించినగూళ్ళ రాజవ్వ కుటుంబాలను బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఆయన వెంట పలువురు సర్పంచులు సామ కవిత- తిరుపతి రెడ్డి,రాంరెడ్డి, పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు వూరడి ప్రవీణ్, మెడికల్ రాజిరెడ్డి, భరత్,గుండెల్లి శ్రీనివాస్, కట్ట ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు సామ లచ్చిరెడ్డి, గొల్లపెల్లి రాజు, అబ్బగోని రవి, ఆకుల వెంకటేష్, శ్రీను, లింగం పెల్లి అంజయ్య, పుల్లూరి రమేష్, మోహన్ రెడ్డి, లచ్చయ్య, ప్రవీణ్, మహేష్, శ్రీదర్ తదితరులు ఉన్నారు ..

ఏరియా ఆస్పత్రి సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అసంతృప్తిగా ఉన్నాయని వేములవాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు.ఎ వేములవాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ వేములవాడ తిప్పపురంలో అతిపెద్ద ఆస్పటల్ అన్ని సౌకర్యాలు ఉన్నాయని రాష్ట్ర మంత్రివర్యులతోని ఓపెనింగ్ చేసి స్థానిక ఎమ్మెల్యేఎక్కడలేని వసతులు ఇక్కడ ఉన్నాయని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని హాస్పిటల్ పరిస్థితి చూస్తుంటే స్వీటీ స్కాన్ లేకపోవడం ఉండి కూడా ప్రయోజనం లేకపోవడం ఒక ఐదు నెలల కింద శ్వాస అందక చనిపోవడం నెలకిందం పసిపాప చనిపోవడం ఇవన్నీ చూస్తుంటే నిర్లక్ష్య వైఖరిగా కనిపిస్తుందని దీనికి పూర్తిగా బాధ్యత స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలని వారు అన్నారు. ఇకనైనా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని హాస్పటల్ అంటే ఒక దేవాలయం గా ప్రజలకు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య చిలుక రమేష్ కనికరపు రాకేష్ నాగుల రాము గౌడ్ మెండే రాజు దాడి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

చిన్న తరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహకాలు!

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో రజిత ఇటీవల ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకొని మరణించగా, అలాగే అనారోగ్యంతో మరణించిన ఊరగొండ వెంకటేశం(42),"ఆరె ప్రశాంత్" (30) వేములవాడ రూరల్ మండలం లింగం పెల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించినగూళ్ళ రాజవ్వ కుటుంబాలను బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఆయన వెంట పలువురు సర్పంచులు సామ కవిత- తిరుపతి రెడ్డి,రాంరెడ్డి, పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు వూరడి ప్రవీణ్, మెడికల్ రాజిరెడ్డి, భరత్,గుండెల్లి శ్రీనివాస్, కట్ట ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు సామ లచ్చిరెడ్డి, గొల్లపెల్లి రాజు, అబ్బగోని రవి, ఆకుల వెంకటేష్, శ్రీను, లింగం పెల్లి అంజయ్య, పుల్లూరి రమేష్, మోహన్ రెడ్డి, లచ్చయ్య, ప్రవీణ్, మహేష్, శ్రీదర్ తదితరులు ఉన్నారు ..

దళిత బంధు బస్ యూనిట్ ప్రారంభించిన మంత్రులు

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): దళిత బంధు కార్యక్రవం లో భాగంగా చందుర్తి గ్రామనికి చెందిన రాగుల సాగర్, నేరెళ్ల శేఖర్ లకు కేటాయించిన దళిత బంధు బస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంత్రి లు కొప్పుల ఈశ్వర్ , కే.టీ.ఆర్. , శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్మన్లు జిందమ్ కళా, రామతీర్థపు మాధవి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏబిఎఫ్ఆర్ఎల్ వారి చేతివృత్తుల బ్రాండ్ జేపోర్ దేశములో తన 20వ దుకాణాన్ని ప్రారంభనీ

హైదరాబాద్, జులై 6:ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రీటెయిల్ లైఫ్?స్టైల్ (ఏబిఎఫ్ఆర్ఎల్) నుండి భారతదేశపు ప్రముఖ చేతివృత్తుల జీవనశైలి బ్రాండ్ అయిన జేపోర్, ఈరోజు హైదరాబాదులో తన మొదటి దుకాణం ప్రారంభాన్ని ప్రకటించింది. ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ ప్రారంభము, దేశములో తన ఉనికిని విస్తరించేందుకు ఒక అవకాశము అయినందున, జేపోర్ కు ఒక ప్రధానమైన మైలురాయిగా నిలుస్తుంది. హైదరాబాదులోని జూబిలీ హిల్స్ వంటి ప్రధాన ప్రాంతములో ఉన్న ఈ కొత్త దుకాణము, అద్భుతమైన దక్కన్ సంస్కృతి సున్నితమైన చేతిపనుల పట్ల జేపోర్ యొక్క నిబద్ధతకు ఒక ప్రామాణికము. హైదరాబాదులో జేపోర్ వారి మొదటి ప్రత్యేకమైన బ్రాండ్, జేపోర్ వారి ముఖద్వారం, ఒక రేఖాగణిత జాలి ద్వారా కనిపించే, పంజాబ్ కు చెందిన జానపద ఎంబ్రాయిడరీ సంప్రదాయం అయిన ఫుల్కారి హస్తకళ యొక్క ప్రతిబింబము. వినియోగదారులు కళలు చేతిపనులను ఆవిష్కరించేలా ఆహ్వానిస్తుంది. రష్మి శుక్ల, బిజినెస్ హెడ్, జేపోర్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రీటెయిల్ లిమిటెడ్ ఇలా అన్నారు, "భారతదేశములో, జేపోర్ వారి 20 దుకాణాలు ఉండగా, హైదరాబాదు మార్కెట్లో మా మొదటి దుకాణం ప్రారంభాన్ని ప్రకటించుటకు మేమెంతో సంతోషిస్తున్నాము . వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన రీటెయిల్ షాపింగ్ అనుభూతిని అందిస్తూ, దేశవ్యాప్తంగా మా ఉనికిని పెంచుకొని శక్తివంతం చేసుకోవాలని ఆశిస్తున్నాము", అని శ్రీమతి. శుక్లా అన్నారు.

దుకాణము మధ్యలో, దక్కన్ వారసత్వ సంస్కృతికి నివాళిగా పక్షిశాల యొక్క స్థానిక దృశ్యాలను చూపించే, ప్రామాణికమైన కలంకారి కళతో అలంకరించబడిన ఒక ఆకర్షణీయమైన గోడ ఉంది. ఈ అద్భుతమైన ప్రాతినిధ్యం, సంప్రదాయిక భారతీయ కళా రూపాలను సమకాలీన సందర్భములో ప్రదర్శిస్తూ, వాటిని పరిరక్షించుట ప్రోత్సహించుట పట్ల జేపోర్ వారి నిబద్ధతను తెలుపుతుంది. జేపోర్ వారి దుకాణము, తెలంగాణ వారి హస్తకళాకారుల నైపుణ్యము చేతిపనులను ప్రదర్శించే బిద్రి చేతితో-చెక్కిన గోడ ప్లేట్స్ ను చూపుతూ భారతీయ గొప్ప వారసత్వాన్ని చూపే అందమైన హస్తకళలను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ దుకాణము, ప్రేరేపించే 8-అడుగుల గోడ పెయింటింగ్ లో బిగించిన పిచ్వాయ్ కళల పునరుజ్జీవనం ద్వారా ఒక ఆకర్షణీయమైన అనుభూతిని అందిస్తుంది. వీటికి తోడు జైపూర్ నుండి తెచ్చిన కిలిం ధుర్రీస్ తో తయారుచేయబడిన సీటింగ్ వంటి పరిశీలనాత్మక ఆకర్షణలు ఈ ప్రదేశానికి అందాన్ని మరియు సౌకర్యాన్ని అదనంగా చేరుస్తాయి. ప్రత్యేకమైన రీటెయిల్ అనుభవాన్ని అందించడానికి తోడు, జేపోర్ వారి హైదరాబాదు దుకాణములో అనేక ఈవెంట్స్ వర్క్ షాప్స్ నిర్వహించబడతాయి.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT SECUNDERABD
O.P.NO 46 of 2023

Between;
Smt. Sameena Begum & Others
...Petitioners
AND
Md. Kashim & Others
...Respondents.

To.
2. Rahman Sira,
S/o. Saik Aali,
Aged about:Major,
Occupation: Business
(Owner of Crime Vehicle)
R/o. H.No.24-525/A,
Chandragiri Nagar,
Near UMCC Hospital,
Gajularamamam,
Quthubullapur,
Medchal,T.S-500 055.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.2) for compensation for Rs.70,00,000/- and the same is posted for your appearance on **14-07-2023.**

You are advised to appear on **14-07-2023** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012)
GODUGU KRISHNA (TS/1539/2017)
Advocates
#H.No.3-12-126/1/405, P.S. Residency, P.S. Colony, Ramanthapur, Amberpet, Hyderabad-13.
kalavathireddy61@gmail.com
Counsel for Petitioners.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT SECUNDERABD
O.P.NO 47 of 2023

Between;
Mr. Subhendu Das @ Shubhendu
...Petitioner
AND
Md. Kashim & Others
...Respondents.

To.
2. Rahman Sira,
S/o. Saik Aali,
Aged about:Major,
Occupation: Business
(Owner of Crime Vehicle)
R/o. H.No.24-525/A,
Chandragiri Nagar,
Near UMCC Hospital,
Gajularamamam,
Quthubullapur,
Medchal,T.S-500 055.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.2) for compensation for Rs.10,00,000/- and the same is posted for your appearance on **14-07-2023.**

You are advised to appear on **14-07-2023** at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)

M/s. BANDI KALAVATHI REDDY (TS/1917/2012)
GODUGU KRISHNA (TS/1539/2017)
Advocates
#H.No.3-12-126/1/405, P.S. Residency, P.S. Colony, Ramanthapur, Amberpet, Hyderabad-13.
kalavathireddy61@gmail.com
Counsel for Petitioners.

బ్రహ్మంగారి దేవాలయానికి అభివృద్ధికి ఏనుగు మనోహర్ రెడ్డి 20 వేల రూపాయల విరాళం

రాజన్న సిరిసిల్ల, జులై 6:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని "శ్రీ శివ భక్త మార్కండేయ శివపంచాయతన దేవస్థానం" "బ్రహ్మం దేవస్థానం అభివృద్ధికి బి ఆర్ఎస్ సీనియర్ ఏనుగు మనోహర్ రెడ్డి రూ. 20,000/ వేలు విరాళం గురువారం అందజేశారు. అడగగానే 20 వేల రూపాయలు విరాళమిచ్చిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. స్థానిక సర్పంచ్ రాంరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వూరడి ప్రవీణ్, మెడికల్ రాజిరెడ్డి, భరత్, గుండెల్లి శ్రీనివాస్, కట్ట ప్రవీణ్, మార్కండేయ సంఘం అధ్యక్షుడు గుండెల్లి రవి, ఉపాధ్యక్షులు దానపెల్లి రవీందర్, కాసర్ల అరుణ్, మొగులోజి నర్సయ్య, శ్రీధర్,వేణు, శ్రీనివాస్, అంజయ్య, నర్సయ్య, సత్తయ్య, గుండెల్లి రాజు, మదూరి రాజు, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ప్రమా స్వదేశీ వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్స్ కు అద్భుత స్పందన

హైదరాబాద్, జులై 6: ప్రమా ఇండియా దేశీయంగా తయారు చేసిన వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్ సు గురువారం జరిగిన సెక్యూరిటీ అండ్ ఫైర్ ఎక్స్‌పో (సేఫ్) సౌత్ ఇండియా 2023లో ఆవిష్కరించారు. హెచ్డీ కెమెరాల కోసం దేశీయంగా అభివృద్ధి చేశారు. ఇది 5 ఏఎంపీలో అందుబాటులో ఉంది. 10 ఏఎంపీ, 5 ఏఎంపీ స్మార్ట్ రిటైల్ సొల్యూషన్, స్మార్ట్ ఎడ్యుకేషన్ సొల్యూషన్, స్మార్ట్ ట్రాన్స్‌పోర్టేషన్ సొల్యూషన్, సాంస్కృతిక సైట్‌లు, మత పరమైన ప్రదేశాల కోసం సెక్యూరిటీ సొల్యూషన్ ఉన్నాయి. ప్రమా భారత దేశంలోనే అతిపెద్దది. 'ఆత్మనిర్భర్ భారత్' నినాదాన్ని నిజంగా సూచించే మొదటి కంపెనీలలో ఒకటి. '

IN THE COURT OF THE HON'BLE MACT-CUM-V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.P. NO 125 OF 2021

Between:
Vadla Ravi Kumar and Others
...Petitioners
And
P. Bala Goud & others
...Respondents

To
1. P. Bala Goud,
S/o. P. Sathaiah Goud,
Age 38 years, Occ: Driver,
R/o. Railapur Village,
Girmapur Medchal Mandal, Medchal Malkajgiri District.

Take notice that the Petitioners herein have filed the O.P. against you and 2 others for claiming compensation due to death of vadla Rahul in a road accident. The above said O.P. is posted to **20.07.2023** for your appearance. Hence you are hereby required to appear before this Hon'ble Court on **20.07.2023** at 10.30 AM by person or through an Advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THIS HON'BLE COURT)

K. VENU GOPAL REDDY
Advocate.
H.No. 8-2-94/8,
Road No.3
Shakthi Nagar,
L.B. Nagar post
Hyderabad-74.
Ph: 9849902660

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com